


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 75 | ఆదివారం 15 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం

అప్పర్ కృష్ణా జలాల ప్రాజెక్టు (యూకేపీ) మూడో దశ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు.



## మంత్రి లోకేశ్ ఇంట సంబరాలు...

## ఘనంగా దేవాన్ష్ పంచెకట్టు వేడుక...

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆయన కుమారుడు నారా దేవాన్ష్ పంచెకట్టు (ధోతీ) వేడుకను శనివారం కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంతోషకరమైన విషయాన్ని లోకేశ్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. తన కుమారుడు భారతీయ సంప్రదాయాలను స్వీకరించడం చూసి గర్వపడుతున్నానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను కూడా లోకేశ్ పంచుకున్నారు. "ఈ రోజు మా కుటుంబ సభ్యులు, సన్నిహిత బంధువులు అందరం కలిసి దేవాన్ష్ ధోతీ వేడుకను జరుపుకున్నాం. దేవాన్ష్ పెరిగి పెద్దవాడవుతూ మన సంప్రదాయాలను ఇంత మధురమైన రీతిలో స్వీకరించడం చూడటం మా అందరికీ గర్వకారణం. ఈ ప్రత్యేకమైన ఘట్టం నేపథ్యంలో, దేవాన్ష్‌కు జీవితాంతం సంతోషం, విజయం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ వేడుకలో దేవాన్ష్ పంచెకట్టులో సంప్రదాయబద్ధంగా కనిపించాడు. లోకేశ్ పంచుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పలువురు ప్రముఖులు, అభిమానులు దేవాన్ష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక, ఈ విశిష్ట వేడుకకు సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు హాజరై మనవడికి దీవెనలు అందించారు.



## మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం...



తమది 'పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం' అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం నందిగరువులో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో 'మాట-మంతి' కార్యక్రమం నిర్వహించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

**రైతులు దండిగా ఆయిల్ పామ్ సాగు చేయాలి**

**నర్మెట్ల ఆయిల్ పామ్ సందర్శించిన మంత్రులు**

**22న సిఎం చేతుల మీదుగా ప్రారంభిస్తున్నాం**

**వెల్లడించిన తుమ్మల నాగేశ్వర రావు**



## భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

**హర్మూజ్ దాటి భారత్ వైపు రాక**

**ఇరాన్ సహకారంతో సురక్షితంగా నౌకాయానం**

**వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం**

భారత్ మరో విజయం సాధించింది. గల్ఫ్ నుంచి రెండు ఇంధన నౌకలను అత్యంత సురక్షితంగా దేశానికి చేరుకునేలా చేసింది. హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది.

## పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు



**ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన పవన్**

**థింసా నృత్యంతో స్వాగతం పలికిన గిరిజన మహిళలు**

**పార్టీ ఆవిర్భావం సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటిస్తున్నారు. ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన వెళ్లారు. అనంతరం రోడ్డు పనులు పరిశీలించారు. జనసేన ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్‌కు స్థానిక మహిళలు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. పవన్ సమక్షంలో పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు సీఎం శుభాభినందనలు తెలిపారు. పవన్‌కు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఏడు సిద్ధాంతాలతో ప్రజాజీవితాల్లో భాగం కావడం సంతోషమన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక

## ఇరాన్ యురేనియంపై పుతిన్ ప్రతిపాదనకు నో చెప్పిన ట్రంప్!




రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన ఓ ప్రతిపాదనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు. ఇరాన్ శుద్ధిచేసిన యురేనియంను రష్యాకు తరలిస్తామని పుతిన్ ప్రతిపాదించగా, ట్రంప్ అంగీకరించలేదు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరువురు నేతలు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. యుద్ధంలో ఇరాన్‌కు పరిమితస్థాయిలో రష్యా సహకరిస్తుందనే వార్తల నేపథ్యంలో ఇరువురు నేతలు సంభాషించుకున్నారు. రష్యా నుంచి ఇలాంటి ప్రతిపాదన ఇదే మొదటిసారి కాదని అమెరికా చెబుతోంది. ఇంతకుముందు కూడా పుతిన్ ఇలాంటి ప్రతిపాదనలు చేశారని అమెరికా ప్రతినిధి ఒకరు వెల్లడించారు. యురేనియం సురక్షితంగా ఉండేలా చూసుకోవాలనేది అమెరికా వైఖరి అని తెలిపారు. మరోవైపు, పుతిన్ చేసిన ప్రతిపాదనకు ఇరాన్ కూడా అంగీకరించే అవకాశం లేదని తెలుస్తోంది. యుద్ధానికి ముందు అమెరికాతో జరిగిన చర్చల సమయంలో కూడా ఇరాన్ ఇటువంటి అంశాలను అంగీకరించలేదని తెలుస్తోంది.

## గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం చర్యలు

**అప్పన్నను దర్శించుకున్న హోంమంత్రి అనిత**

ఏపీలో గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత గురించి ఆందోళనలు తలెత్తుతుండటంతో రాష్ట్రంలో ఏవిధమైన సంక్షోభం రాకుండా చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ ద్వారా



## దడపుట్టిస్తున్న రోడ్డు ప్రమాదాలు

**ప్రాణాలు పోతున్నా పట్టించుకోని వాహనదారులు**

**వేర్వేరు ఘటనల్లో ఏడుగురు దుర్మరణం**

వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో కొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇకపోతే అతి వేగం, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం ప్రాణాలకు ప్రమాదం అని అధికారులు చెబుతున్నారు. అయితే కొంతమంది డ్రైవర్లు ఇవి ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని గంటల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో భారీ ప్రాణ నష్టం సంభవించింది. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ వద్ద ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ కొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో తండ్రీ కొడుకులు అమృత్ గౌడ్(51), రిశివర్ధన్ గౌడ్(13) తో పాటు సాయి గౌడ్(32) ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతులు పూజలు

**రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్**

**కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం**

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

**కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక**

**రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి**

**కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ**

కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చిగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# 'దొర' వంటి అధికారి దొరకడం కష్టమే!

పోలీసులలో ఆయన నిజమైన దొరగా భాసిల్లారు. 'దొర' అర్థం మరో విధంగా తీసుకోవటం వీరి విషయంలో కుదరదు. పేరుకు దొరే కానీ పోలీసు శాఖలో మానవత్వంతో పాటు వృత్తి నియమాలు వర్ధిల్లేలా చేసిన అధికారి. ఆయన ఏఎస్పీగా వరంగల్‌లో పనిచేసినా, ఎస్పీగా కృష్ణా జిల్లాలో పనిచేసినా, హైదరాబాద్ డీసీపీ, సీపీగా, డీజీపీగా వివిధ హోదాలలో పనిచేసినా చిరునవ్వు చెరగనివ్వకుండా శాఖాపరంగా కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి అత్యంత నైపుణ్యాన్ని ఎలా పొందారో తెలియదు. కానీ అధికారిగా దొర రాజకీయ నాయకులకు, అధికార గణానికీ, చిరుద్యోగులకు, ఏ శాఖలో పనిచేసే వారికైనా అత్యంత ప్రీతిపాత్రుడైన అధికారిగా పేరు తెచ్చుకోవడానికి కారణం... వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం! ఏదీ కష్టం కాదు అని అభిప్రాయపడే వ్యక్తిత్వం నిర్ణయాలను సాధికారికంగా అమలుచేసే అనునయంతో కూడిన ఓపిక ఆయన రిటైర్ అయ్యేంతవరకూ చేదోడువాదోడుగా ఉన్నది. అధికారంలో ఉన్న వారిని గౌరవించడం తెలుసుకొని, వారిని నొప్పించకుండా, వారి నిర్ణయాలను మార్చుకొనే రీతిలో ఒప్పించగల సామర్థ్యంతో ఉద్యోగం చేయడం వల్ల దాదాపు అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారు. ఆయన వృత్తిపరంగా అందరికీ సమంగా గౌరవాన్ని ఇవ్వడం తెలుసు! ఆయన ఇంటెలిజెన్స్ విభాగంలో డీఐజీగా ఉన్నప్పుడు, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాజీవ్‌గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా పెద్ద బహిరంగసభ పెట్టారు. సభ చివర్లో పెద్ద వర్షం రావడంతో చాలామంది పెద్దవారు, కాంగ్రెస్ నాయకులు కార్ల దగ్గరకు పోలేని పరిస్థితి. అదే విభాగంలో ఎస్పీగా ఉన్న నన్ను చూసి "మన కార్లు దగ్గర్లోనే ఉన్నాయిగా! అటు చూడండి, విజయభాస్కరరెడ్డి, రోశయ్య లాంటి వారు వారి వాహనాల కోసం ఎదురుచూస్తున్నారు. అవి ఇప్పట్లో ఈ హడావిడిలో రాలేవు కానీ, వెళ్లి వారికి చెప్పి, మన కార్లలో వారిని పంపించి రండి" అన్నారు. రోశయ్య దగ్గరకు వెళ్లి "మా కార్లు ఉన్నాయి. మీరు డ్రాప్ అయ్యి, తిరిగి పంపించండి" అని చెప్పినప్పుడు... దూరంగా ఉన్న దొరను చూస్తూ "అందుకే దొరను అందరూ అభిమానిస్తారు! నేను చూస్తూనే ఉన్నాను. డీఐజీ ఎరేంజ్ చేశారుగా, ఆయనకు థాంక్స్ చెప్పండి" అని మా కార్లలో వెళ్లిపోయారు. దొరలో భేషజాలు లేకుండా, ఏదైనా వృత్తిలో భాగంగా స్వీకరించే మనస్తత్వం ఉండడం చేతనే డీజీపీగా, అయిదు సంవత్సరాలు అప్రతిహతంగా అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో రాణించగలిగారు. నక్సలైట్ల సమస్యను ఎదుర్కోవటంతో పాటు, గ్రేహౌండ్స్ లాంటి సంస్థను ప్రోత్సహించిన అధికారి ఆయన. అన్నిటికంటే, అందరు పోలీసులూ అభిమానించే 'భద్రత' ఆర్గనైజేషన్ ఆయన రూపకల్పన చేసినదే! ఏ మాత్రం ఎదురుచూడకుండా, ఎవరి సహాయాన్నీ ఆశించకుండా ఇన్నాళ్లూ పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడుతున్న సంస్థ 'భద్రత'. ఇది ఉన్నంతకాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. కొద్ది రోజుల్లో దొర డీజీపీగా చార్జి తీసుకుంటారనుకుంటున్నప్పుడు... ఆదిలాబాద్ జిల్లాలోని సిరిపూర్‌ఉట్నూర్ పోలీసుస్టేషన్‌పై నక్సలైట్లు దాడి చేసి, 16 మంది పోలీసులను చంపేశారు. ఒక డీఎస్పీ (కమ్యూనికేషన్స్)ను వరంగల్ హైదరాబాద్ రోడ్డుమీద ల్యాండ్‌మైన్ పెట్టి చంపేశారు. ఆయన వద్ద తుపాకులు ఉంటాయని వారు అలా చేశారు. ఆయన శాంతిభద్రతలకు సంబంధించిన అధికారి కాకపోవడంతో నక్సలైట్లకు ఆయుధాలు ఏమీ దొరకలేదు. ఆ ఘటనతో పోలీసుల మనోస్థైర్యం మాత్రం బాగా దెబ్బతిన్నది. దొర డీజీపీగా చార్జి తీసుకున్న వెంటనే నక్సలైట్లు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. ఖమ్మం జిల్లా కరకగూడెం పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి, పదహారు మంది పోలీసులను చంపేసి, ఆయుధాలను ఎత్తుకెళ్లారు. ఇవి చూశాక, పోలీసు అధికారిగా ఎలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందో దొరకు పూర్తిగా అర్థమైంది. ఖమ్మం జిల్లా టూర్ సందర్భంగా ఘటనా స్థలాన్ని ప్రత్యేకంగా పరిశీలించడానికి వెళ్లినప్పుడు ఒక అంశం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో, 'నక్సలైట్లను ఎదుర్కోవడానికి పోలీసులు సరైన శిక్షణ లేకుండా ఉన్నారు' అని ఆయనకు అర్థమైంది. అదేంటంటే... ఒక పోలీసు స్టెన్‌గన్‌తో వెళ్తుండడం గమనించి, కారు ఆపి ఆ గన్‌ను ఏ విధంగా ఉపయోగిస్తారో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. కానీ, అతను దాన్ని సరిగ్గా ఉపయోగించలేకపోవడంతో, అతనికి సరైన శిక్షణ లేదు అన్న విషయం దొరకు అవగతమైంది. ఆయుధాలు సరిగ్గా ఉపయోగించలేని పోలీసులు స్టేషన్లను, ప్రజలను ఎలా కాపాడగలరు అన్న ప్రశ్న ఆయనను తొలిచివేసింది. దాంతో ఆయన అన్ని ర్యాంకుల పోలీసులకు ఆయుధాల శిక్షణ కోసం సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్‌ను సంప్రదించి, శిక్షణ కార్యక్రమం మొదలుపెట్టారు. డీజీ, బీఎస్ఎఫ్; డీజీ, సీఆర్‌పీఎఫ్ ఈ విషయంలో తగిన సహకారం అందించడం కేవలం దొర చొరవ వల్లనే జరిగింది. గ్రేహౌండ్స్ అనే ప్రత్యేక దళానికి శిక్షణ కోసం స్పెషల్ సర్వీసెస్ బ్యూరో నుంచి ఎస్.ఎస్.భట్టి అనే నిష్ణాతుడైన రిటైర్డ్ అధికారిని కౌంటర్ ఇన్‌సర్జెంట్ కన్సల్టెంట్‌గా నియమించారు. దాంతో గ్రేహౌండ్స్‌కు సిసలైన శిక్షణ దొరికి, వారు నక్సలైట్ మూమెంట్‌ను నియంత్రించడంలో నిష్ణాతులయ్యారు. దొర ముందు చూపు వల్లే అది సాధ్యపడింది! నక్సల్స్ చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సముచిత గౌరవాన్ని పోలీసు శాఖ ఇచ్చేది. అలా చనిపోయిన వారి అంత్యక్రియలకు సీనియర్ అధికారి హాజరుకావడాన్ని దొర నియమంగా పెట్టడంతో పోలీసులలో మనోధైర్యం బాగా పెరిగింది. ఈ విషయంలో ఎన్నో సహాయక చర్యలు తలపెట్టడంతో దొర హయాంలో పోలీసులు ప్రాణాలకు తెగించి పోరాడారు. ధైర్యంతో పాటు కలిసికట్టుగా అన్ని సమస్యలను ఎదుర్కొనేలా పోలీసు శాఖను దొర తీర్చిదిద్దారు. గ్రేహౌండ్స్ బలమైన ఫోర్స్‌గా తయారుకావడానికి కారణం దొర ఆ దళాన్ని అనేకసార్లు సందర్శించి వారిలో మనోనిబ్బరాన్ని కలిగించారు. వ్యాస్ వంటి సమర్థుడైన అధికారికి డీజీపీగా దొర ఇచ్చిన సహకారంతో గ్రేహౌండ్స్ దేశంలోనే గణనీయమైన ఫైటింగ్ ఫోర్స్‌గా పేరు తెచ్చుకుంది. అరమరికలు లేకుండా ప్రభుత్వానికి అవగాహన కల్పించడం వల్ల అప్పటి ప్రభుత్వం దొరను శాఖాపరంగా ప్రోత్సహించింది. ఆయన అసాధారణ రీతిలో నక్సలైట్లను, మతకల్లోలాలను అదుపుచేశారు. దీంతో తన ప్రాణాలకు హై రిస్క్ ఏర్పడినా ఆయన వెరవలేదు. మరణించే చివరి క్షణం వరకూ దొరకు ప్రభుత్వం జెడ్‌ప్లస్ కేటగిరీలో సెక్యూరిటీ ఇచ్చిందంటే అధికారిగా ఆయన చూపిన చొరవ, ధైర్యం, తెగింపు వల్లనే. పోలీసులకు దొర లాంటి అధికారి దొరకటం కష్టమే! కానీ అలాంటి అధికారి అవసరమే పోలీసు శాఖకు ప్రస్తుతం ఎంతగానో ఉంది.

# అడవి నుంచి వచ్చి ఎన్నికల్లో తప్పిపోవాలా?!

'తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది' అని నా చిన్నతనంలో కొన్ని మారుమూల పల్లెల్లో గోడలపై రాతలు కనిపించేవి. విద్యార్థిగా ఉన్నప్పుడు పుస్తకాల్లో కొన్ని పేజీలపైనా ఇలాంటి స్లోగన్స్ చూసేవాళ్ళం. మావోయిస్టులు మొన్నటి వరకు చేసి విరమిస్తున్న సాయుధ పోరాటం సరైనదేనా అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్ళవి. అయితే బుల్లెట్ కంటే బ్యాలెట్ నయమన్న వాదనపై మాత్రం తప్పక చర్చ జరగాలి. ఎమ్మా గిల్డ్‌మన్ అనే ఒక అమెరికన్ అనార్కిస్ట్ ఎన్నికలపై ఆసక్తికరమైన మాట చెప్పారు. 'ఎన్నికలు ప్రజల జీవితాల్లో మార్పును తెస్తాయన్నది నిజమే అయితే వాటిని చట్టవిరుద్ధమని ఎప్పుడో ప్రకటించేవారు' అన్నది గిల్డ్‌మన్ అభిప్రాయం. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ కూడా భారత ఎన్నికల వ్యవస్థపై నిర్దిష్టమైన అభిప్రాయాలతో ఉండేవారు. ఇండియాలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఇక్కడ సోషల్ డెమోక్రసీ, ఎకనామిక్ డెమోక్రసీ విజయవంతం అయితే తప్ప పొలిటికల్ డెమోక్రసీ విజయవంతం కాదని అంబేడ్కర్ అభిప్రాయం. ఇండియా లాంటి దేశంలో సోషల్ డెమోక్రసీ విజయవంతం కావడం సాధ్యమేనా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. బయటకు వచ్చిన మావోయిస్టులు వారి భవిష్యత్తు కార్యాచరణపై తమ అభిప్రాయాలను పొడిపొడిగా చెప్తున్నారు. ఇన్ని రోజులు ప్రజల కోసం పని చేశామనీ, ఇకపై కూడా ప్రజాస్వామిక పద్ధతుల్లో ప్రజల కోసం పనిచేస్తామనీ అంటున్నారు. బయటి సమాజంలో కూడా చాలామంది మావోయిస్టులు ప్రత్యక్ష ఎన్నికల్లోకి రావాలని కోరుకుంటున్నారు. బ్యాలెట్ వ్యవస్థ దారి తప్పిందన్న కారణంతోనే బుల్లెట్ మార్గాన్ని ఎంచుకున్న మావోయిస్టులు మళ్ళీ బ్యాలెట్ బాట పట్టాలని కోరుకోవడం సరైనదేనా? అనే అంశంపై చర్చ జరగాల్సిందే. మావోయిస్టులు సాయుధపోరాట మార్గంలోనే కొనసాగితే అది విజయవంతం అయ్యేదో కాదో తెలియదు. కానీ ఈ దేశంలో ఎన్నికల వ్యవస్థ ముమ్మాటికీ విజయవంతం కాదు. ఇటీవల జరుగుతున్న ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు చూస్తూ ఉన్నాం. "మా గ్రామంలో ఓటుకు నాలుగు వేలు పంచారు. మాకు రెండు వేలు మాత్రమే ఇస్తున్నారు. మా ఓటుకు విలువ లేదా? మాకు కూడా నాలుగు వేలు ఇవ్వాల్సిందే" అనే డిమాండ్‌తో గ్రామ ప్రజలంతా ఏకమై ధర్నా నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మావోయిస్టులు ప్రత్యక్ష ఎన్నికల వ్యవస్థలోకి రావాలని కొందరు కోరుకోవడం బాధాకరం. పార్లమెంటరీ ఎన్నికల్లోకి మావోయిస్టులు రావాలని సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నవారు ఎవరైనా నిజంగా మావోయిస్టులు ఎన్నికల్లోకి వస్తే తమ తమ రాజకీయ పార్టీల విధేయతలను వదిలి అన్నలతో కలిసి నడుస్తారా? ప్రస్తుత పరిస్థితుల్లో పాలిటిక్స్‌లోకి వస్తే మావోయిస్టులకు మరిన్ని గుణపాఠాలు ఎదురవ్వడం తప్ప ఒరిగేదేమీ ఉండదనేది వాస్తవం. నిజానికి ప్రత్యక్ష ఎన్నికల్లోకి వస్తామని బయటకు వచ్చిన మావోయిస్టులు స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. సాయుధ పోరాటాన్ని విడిచిపెట్టి పక్కకు వస్తున్నామని చెప్తున్నారు. సొంత రాజకీయ విశ్వాసాలపై మాత్రం ఎలాంటి భిన్నాభిప్రాయాలూ వ్యక్తం చేయట్లేదు. ఇంతకాలం తాము నమ్ముకున్న రాజకీయ అవగాహనతోనే ఇకపైన ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల కోసం పనిచేస్తామని చెప్తున్నారు. దశాబ్దాల పాటు ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అడవిలో ఉండి కొట్లాడిన వాళ్ళకు ప్రజలపై అమితమైన ప్రేమ ఉంటుందని భావించవచ్చు. కాబట్టి ఇన్ని రోజులు అజ్ఞాతంగా ఉంటూ ప్రజల కోసం పనిచేసిన మావోయిస్టులు బయటకు వచ్చిన తర్వాత కూడా ప్రజల గొంతుకగా నిలవాలి. వారు ప్రజల తరఫున ఒక 'ప్రెజర్ గ్రూప్'గా ఉంటేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. మావోయిస్టులు ఒక ప్రజాసంఘంగా మారి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తే బాగుంటుంది. బయటకు వచ్చిన మావోయిస్టులు గానీ, వాళ్ళను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నవాళ్ళు గానీ ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ప్రజా ఉద్యమాలు ప్రజలను ఏకం చేస్తాయి. ఎన్నికలు ప్రజలను విడదీస్తాయి. బయటకు వచ్చిన మావోయిస్టులు రాజ్యాంగ పరిధిలో ప్రజల కోసం ప్రజల తరఫున పనిచేయాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించే ఉద్యమంలో వాళ్ళు భాగం కావాలని కోరుకుందాం.




# మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం...

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "గత ప్రభుత్వంలో కనీసం సమస్యలు చెప్పుకోవడానికి కూడా ప్రజలు భయపడేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగమే మీ గడప వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా పాలనను ప్రక్షాళన చేశాం. మీరు కష్టాలు చెప్పుకోవడానికి రోడ్ల మీదకు రాకముందే వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం నిధులు మళ్లించడం వల్లే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. "జలజీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఏజెన్సీ గ్రామాల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించాం. గిరి శిఖర గ్రామాల్లో గర్భిణీలు పడుతున్న డోలీ కష్టాలు ఇక కనిపించకూడదన్నదే మా లక్ష్యం" అని వివరించారు. కేవలం 40 గడపలున్న నందిగరువు గ్రామానికి రూ.2 కోట్లతో రోడ్డు నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని లక్షలాది మంది మధ్య కాకుండా, 70 ఏళ్లుగా రోడ్డుకు నోచుకోని మారుమూల గిరిజన గ్రామంలో జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పవన్ అన్నారు. "ఈ ప్రాంతంలో కూటమి అభ్యర్థులు గెలవకపోయినా మేము ఎక్కడా వివక్ష చూపించం. మీరు ఓట్లు వేశారా లేదా అని చూడకుండా, మీరు బాగుండాలనే పనిచేస్తాం. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ఇలాంటి ప్రాంతాలకు రావడానికి నాయకులు భయపడతారేమో కానీ, ప్రజల కోసం పనిచేసే నాకు ఎలాంటి భయాలు లేవు" అని స్పష్టం చేశారు. 'మాట-మంతి'లో భాగంగా గ్రామస్థులు ప్రస్తావించిన పలు సమస్యలకు పవన్ కల్యాణ్ అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. ఓనూరు పాఠశాల మరమ్మతులు, కొత్తపాలెం గ్రామానికి 1.6 కి.మీ. రోడ్డు మంజూరు, అసంపూర్తిగా ఉన్న పాఠశాల, అంగన్‌వాడీ భవనాల పూర్తికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ సాగుచేయాలన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మారాలని లేకపోతే రైతులకు నష్టం జరుగుతుందన్నారు . సిద్దిపేట జిల్లా నర్మేటట్టలో మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి తుమ్మల.. 'తెలంగాణకు సిద్దిపేట కేంద్రంగా ఉంటుంది అందుకే ఇక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలు పెట్టాం. ఇక్కడ రూ. 40 కోట్లతో రిఫైరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తాం. రైతులు పండించిన వేస్టేజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తాం. కేంద్రం వరి ధాన్యం కొనబోమని చెబుతోంది.రబీలో కూడా అత్యధికంగా మనమే వరి పండిస్తున్నాం. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో ఎక్కువ సాగు చేస్తున్నారు. నా వరి పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నా. ఇక్కడ ఉన్న బాలకృష్ణ దళిత రైతు ధైర్యంతో ఆయిల్ పామ్ సాగు చేసి లాభాలు పొందుతున్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి... సాగు కావాల్సిన అన్ని సబ్సిడీ ప్రభుత్వం మీకు ఇస్తుంది. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రూ. 12 వేలకు టన్ను ఉంటే... కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే ఇప్పుడు రూ.21 వేలకు టన్ను చేశాం. రైతులను కష్టాల నుంచి తప్పించాలన్న.. గ్రామాలు పచ్చగా ఉండాలన్నా హార్టికల్చర్ క్రాప్స్ వేయాలి. నేను నా సొంత పొలంలో వక్క సాగు చేస్తున్న... ఆయిల్ పామ్ సాగులో ఇంటర్ క్రాప్ పంటలకు కూడా సబ్సిడీ ఇస్తాం. 30 జిల్లాలో పామ్ ఆయిల్ ఎ÷-లాంటేషన్ జరుగుతుంది . రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని పంట పామ్ ఆయిల్ . తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలుస్తాం. వారికి కావాల్సిన స్టాల్స్ అన్ని పెడతాం' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ... మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ పామ్ ఆయిల్ తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నాం. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నా అని పొన్నం అన్నారు.

# దడపుట్టిస్తున్న రోడ్డు ప్రమాదాలు

మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ స్టేషన్ సమీపంలో స్కూటీని బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రి వద్ద ఆటో, స్కూటీ ఢీకొన్న ఘటనలో శ్రీనివాస్, విజయ్ అనే ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల వద్ద ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరు డ్రైవర్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు

విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ తదితరులు పవన్‌ను కలిసి స్వాగతం పలికారు. తరవాత హెలికాప్టర్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరుకు బయలుదేరారు పవన్. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పర్యటన జరగనుంది. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో గిరిజనుల మధ్య ఈ వేడుకలు నిర్వహించనున్నారు. పాడేరులో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద 'అడవితల్లి బాట' పేరిట నిర్మించిన రహదారులను డిప్యూటీ సీఎం పరిశీలించనున్నారు. ఆపై నిర్మాణం పూర్తయిన రహదారులను పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం గిరిజనులతో 'మాటా-మంతి' కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకుని చర్చించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు

ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇదిలావుంటే శ్రీశైలంలో భారీగా రద్దీ పెరగింది. వరు సెలవులకు తోడు కన్నడ భక్తుల రాకతో శ్రీశైలం కిటకిటలాడుతోంది.

## గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం చర్యలు

ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ఆర్టీజీఎస్ రాష్ట్రానికి గుండెలాంటిదిగా హోంమంత్రి పేర్కొన్నారు. అధికారులకు సీఎం చంద్రబాబు తగిన ఆదేశాలు జారీ చేశారన్నారు.ల గ్యాస్ సరఫరా సాఫీగా సాగేలా చూస్తున్నట్లు హోంమంత్రి వివరించారు. దయచేసి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. గ్యాస్ సరఫరాపై సామాజిక మాధ్యమాల్లో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఇదిలావుంటే శనివారం ఉదయం సింహాచలం అప్పన్న స్వామిని హోం మంత్రి అనిత దర్శించుకున్నారు. చందనోత్సవం, స్వామివారి కళ్యాణోత్సవం నేపథ్యంలో అధికారులు, అర్చకులతో ఏర్పాట్లపై చర్చించారు. గత సంవత్సరం చందనోత్సవానికి 1,20,000 మంది భక్తులు స్వామివారి దర్శనానికి రావడం జరిగిందని హోంమంత్రి తెలిపారు. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఈనెలాఖరిలో మంత్రుల బృందం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షించనున్నట్లు తెలిపారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశాం

**పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, నంది పత్రిక....పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల అంశం పై కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుండి రాష్ట్రమంతటా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాలో 37 వేల 331 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.. 160 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లకు సంబంధించి డిపార్ట్‌మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎస్కార్ట్ సౌకర్యం, వాహనాలను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక కేంద్రాల్లో సిసిటివి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమీపంలోని జిరాక్స్ షాపులు మరియు ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయబడతాయన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. వేసవి కాలం దృష్ట్యా అన్ని కేంద్రాల్లో ఓఆర్ఎస్ (రా=రా) ప్యాకెట్లు, త్రాగునీటి సౌకర్యం, ముఖ్యమైన మందులు మరియు మెడికల్ స్టాఫ్ పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం అన్ని 160 కేంద్రాలలో తగినంత ఫర్నిచర్ మరియు తాగునీటి సదుపాయం కల్పించారన్నారు. విద్యార్థులు మరియు సిబ్బంది కోసం ఏపీఎస్ఆర్‌టిసి ద్వారా ప్రత్యేక బస్సులు మరియు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ప్రశ్న పత్రాలను 34 పోలీస్ స్టేషన్లలో భద్రపరిచామన్నారు. వీటిని పరీక్ష రోజు ఉదయం 8:00 గంటలకు తెరిచి, 8:30 కి కేంద్రాలకు చేరుస్తారన్నారు. పరీక్ష కేంద్రాల్లో తగినంత గాలి మరియు వెలుతురు ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ తీసుకురాకూడదన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు ఏవీ అనుమతించబడవన్నారు. ఇన్విజిలేటర్లకు కూడా పరీక్ష కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించడం లేదన్నారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలు చేరుకునేందుకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు.



**ఆల్ ది బెస్ట్** పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు కలెక్టర్ ఆల్ ద బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ కోరారు. ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రం చేరుకోవాలని సూచించారు. అందువల్ల ఒత్తిడి ఉండదని సూచించారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో డి ఈ ఓ సుధాకర్ పాల్గొన్నారు.

# పేదల మధ్య కేక్ కటింగ్‌తో జనసేన ఆవిర్భావ వేడుకలు

**సేవా కార్యక్రమాలతో జనసేన ఆవిర్భావ దినోత్సవం**



బద్వేల్, మార్చి 14 (నంది పత్రిక ): మార్చి 14వ తేదీన బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని దళితవాడ శీలంవారిపల్లిలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదల మధ్య కేక్ కట్ చేసి, సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బద్వేల్ జనసేన యువతరం నాయకులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, దద్దం నాగార్జున, బాల చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, జనసేన సీనియర్ నాయకుడు తుడిమెల్ల మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మఠం సత్రం ఛైర్మన్ డి. అశోక్, నీటి సంఘం ఛైర్మన్ కొర్రపాటి సురేంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్ని సుబ్బారావు పాల్గొన్నారు. అలాగే గోపవరం జనసేన నాయకులు పి. మనోహర్, శ్రీకాంత్ రెడ్డి, బద్వేల్ జనసేన యువ నాయకులు వాయిలేటి శ్రీనివాసులు, తుడిమెల్ల సురేంద్ర, మస్తాన్, వంశీకృష్ణ, సింగంశెట్టి సుధీర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసైనికులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.



# నిస్పక్షపాత సేవకు పట్టం కట్టిన వేళ..

**బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నూనె హజరత్ యాదవ్..**



నెల్లూరు మార్చి 14నంది పత్రిక : తాను నమ్ముకున్న సిద్ధాంతాల కొరకు మొదటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించడం ..నిస్వార్థంగా భారతీయ జనతా పార్టీ గెలుపు మరియు బలోపేతానికి ఆ యువ నాయకుడి కృషి ఎనలేనిది..మారుమూల మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండల పరిధిలోని నందవరం గ్రామానికి చెందిన ఒక సాదాసీదా కార్యకర్తగా మొదలుకొని నేడు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నూనె హజరత్ యాదవ్ పదవిని అధిరోహించడం సామాన్య విషయం కాదు.. నూనె హజరత్ యాదవ్ మర్రిపాడు మండల యువ కార్యకర్తగా అతి తక్కువ సమయంలో ఎక్కువ ప్రజా ఆదరణ మరియు నాయకుల యొక్క మన్ననలను పొందిన వ్యక్తిగా అందరికీ సుపరిచితుడే. అటువంటి మంచి మనసున్న వ్యక్తికి నేడు జాతీయ నాయకులు ఆయన యొక్క సేవను గుర్తించి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నూనె హజరత్ యాదవ్ ని నియమించడం సంతోషకరమని మండల ప్రజానీకం మరియు సుపరిచిత నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఇటువంటి మహోన్నతమైన పదవులను లబ్ధి చేకూర్చే దిశగా శ్రమించిన సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీ రెడ్డి కి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి కి నా హృదయపూర్వక అభినందనలు చెబుతూ నమ్మి ఇచ్చిన పదవికి న్యాయం చేసే దిశగా నా యొక్క ప్రయాణం ముందుకు సాగునని ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి యొక్క శ్రేయోభిలాషిగా మెలుగుతానని తెలిపారు.

# గోల్డ్ మెడల్ అందుకున్న వంశీ కృష్ణ



బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 14: బండి ఆత్మకూరు కు చెందిన ముంతల వంశీకృష్ణ ఎంబిబిఎస్ లో గోల్డ్ మెడల్ ను అందుకున్నారు. శాంతిరాం మెడికల్ కాలేజీలో వంశీకృష్ణ 2020 బ్యాచ్ కి చెందినవారు. 2021 నుండి 2026 వరకు ఐదు సంవత్సరాల కోర్సును పూర్తి చేశారు. ఈ సందర్భంగా శాంతిరాం మెడికల్ కళాశాలలో జరిగిన ఒక సమావేశంలో విజయవాడ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ వైస్ ఛాన్స్ లర్ ఉల్లెల్ల చంద్రశేఖర్, మెడికల్ కళాశాల శాంతి రాముడు చేతుల మీదుగా ఎంబిబిఎస్ గోల్డ్ మెడల్ ను వంశీకృష్ణ అందుకున్నారు. నా తల్లిదండ్రులు ముంతల ఆంజనేయులు, తిరుపతమ్మల ప్రోత్సాహంతోనే ఎంబిబిఎస్ ను పూర్తి చేయడం జరిగిందని వంశీకృష్ణ పేర్కొన్నారు. పేద కుటుంబంలో పుట్టిన తనను తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకుంటూ తాను ఎంబిబిఎస్ పూర్తి చేసేందుకు ఎంతో కష్టపడ్డారని పేర్కొన్నారు. వంశీకృష్ణ ఎంబిబిఎస్ గోల్డ్ మెడల్ ను తీసుకోవడం పట్ల కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



# 'ట్రేడ్' రుసుముల వసూళ్ల ముమ్మరం చేయండి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పాత రుసుములు యథాతథమని ప్రచారం చేయండి**

**మార్చి 31 నాటికి పూర్తి బకాయిలను రాబట్టాలి**



కర్నూలు నంది పత్రిక.... నగరంలోని వ్యాపారస్తులు తమ ట్రేడ్ లైసెన్స్‌లను పాత రుసుముల ప్రకారమే రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించిన నేపథ్యంలో ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూళ్లను ముమ్మరం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం పారిశుద్ధ్య తనిఖీదారులు, కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రేడ్ లైసెన్స్ రుసుముల పెంపుదలను నిలిపివేయాలని గత నెల 6న మంత్రి టీజీ భరత్ ఆదేశించారని, అందుకు అనుగుణంగా కర్నూలు నగరపాలక సంస్థ ప్రభుత్వం దృష్టికి విషయం తీసుకువెళ్లినట్లు తెలిపారు. అనంతరం పరిపాలన అనుమతులు, సాంకేతిక సమస్యలను అధిగమించి పాత ధరలను యథాతథంగా వసూలు చేసేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉంటుందని, అనంతరం అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. మొండి వ్యాపారస్తుల వద్దకు వెళ్లి బకాయిలను వసూలు చేయాలని సూచించారు. బకాయిదారులు స్వచ్ఛందంగా రుసుములు చెల్లించాలని కమిషనర్ కోరారు. కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా "మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే "





**మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా విస్తృత తనిఖీలు.**

**సరైన పత్రాలు లేని 69 వాహనాలు స్వాధీనం .**

**ఒక బైండ్ ఓవర్ కేసు నమోదు.**

**డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా .**

**అనుమానస్పద కదలికలను పర్యవేక్షించిన పోలీసులు.**

కర్నూలు నంది పత్రిక.... జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో శనివారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 158 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.
వాహనాలను , అనుమానాస్పద వ్యక్తులను తనిఖీలు చేశారు. మొత్తం 600 మంది వ్యక్తులను మరియు 193 వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 69 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పత్తికొండ సబ్ డివిజన్ ఆలూరు పియస్ పరిధి లో ఒక బైండ్ ఓవర్ కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , సిఐలు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, ఎస్సైలు , ఈగల్ టీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, నంది పత్రిక......రెవెన్యూ భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అని రకాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో మ్యుటేషన్లు, అసైన్‌మెంట్ సమస్యలు మరియు డాటెడ్ ల్యాండ్స్ వంటి ఫిర్యాదులను స్వీకరిస్తారన్నారు. డిసెంబర్ చివరి వారం నుండి ఇప్పటివరకు 1,523 దరఖాస్తులు రాగా, అందులో 724 పరిష్కరించబడ్డాయన్నారు. మిగిలిన 799 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఇనామ్ భూములను పట్టా భూములుగా మార్చడానికి ప్రభుత్వం (స్వచ్ఛందంగా) చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 36,689 ఇనామ్ భూముల ఎంట్రీలు ఉండగా, ఇప్పటికే 30,714 సరి చేయబడ్డాయన్నారు. మిగిలిన 5,975 ఎంట్రీలను వచ్చే నెలలోపు పూర్తి చేస్తామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం డివిజన్ల వారీగా ప్రత్యేక క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. డాటెడ్ ల్యాండ్స్, 22ఏ మరియు వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ అన్నీ కలిపి 3,937 అప్లికేషన్లు వచ్చాయన్నారు. ఇందులో 22ఏ కి సంబంధించి 600, డాటెడ్ ల్యాండ్ కి సంబంధించి 2,797 ఉన్నాయన్నారు. చాలా చోట్ల చుక్కల భూములు రెగ్యులరైజ్ చేయలేదని, ఇప్పుడు ఆ చుక్కల భూములన్నీ కూడా రెక్టిఫై చేస్తున్నామన్నారు. మొత్తం 3,937 వాటిని పరిశీలించి ఇప్పటివరకు 1,700 అప్లికేషన్లను పరిష్కరించామన్నారు. ఇంకా 2,220 మిగిలి ఉన్నాయని వీటిని కూడా ఒకటి లేదా ఒకటిన్నర నెలల్లో డ్రైవ్ మోడ్‌లో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాం అన్నారు. పిజిఆర్ఎస్ (గ్రా+=వా) గ్రీవెన్స్ లో 60% నుండి 70% వరకు రెవెన్యూ సమస్యలే ఎక్కువగా వస్తున్నాయని, దీని కోసం మేము ప్రతి సోమవారం ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ లను నిర్వహించడంతో పాటు డివిజన్ల వారీగా స్పెషల్ క్యాంప్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్రాగునీటి సమస్యలపై కూడా దృష్టి సారిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.



# బ్రహ్మం మఠం నందు గల మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామితక్షణమే పునరుద్ధరించండి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ**



కర్నూలు నంది పత్రిక...బ్రహ్మం మఠం నందు గల మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామితక్షణమే పునరుద్ధరించాలనిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ అన్నారు. దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనరాయణ రెడ్డి ని తాడేపల్లి లోని వారి స్వగృహం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ కలిసి బ్రహ్మం మఠం నందు గల మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నివాస గృహం తుఫాను దాటికి కూలిపోయిన విషయం గురించి వారికి గుర్తు చేసి తక్షణమే పునర్నిర్మించాలని అదే విధంగా మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి మాతా గోవింద మాంబ కల్యాణోత్సవంనకు మరియు స్వామి వారి ఆరాధ నోత్సవాలకు అలాగే మాత ఈశ్వరి దేవి ఆరాధనో త్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు సమర్పించవలసినదిగా కోరటం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ ఎం.డి ఫోరం ఫర్ డెమోక్రసీ ఏపీ కన్వీనర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కుప్పిలి నాగబాబు సుతారు రాఘవేంద్ర పాల్గొనడం జరిగింది...

# నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి





**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**రహదారి నిర్మాణంలో నాణ్యత లోపాలపై ఆగ్రహం**

**గుత్తేదారుల బిల్లులు పెండింగ్లో పెట్టుకోవద్దు**

కర్నూలు నంది పత్రిక.... నగరంలో రహదారులు, డ్రైనేజీ కాలువలు వంటి మౌలిక సదుపాయాల పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. శనివారం ఆయన చెక్‌పోస్ట్ సమీపంలో నందికొట్కూరు రహదారి నుండి నంద్యాల రహదారికి అనుసంధాన బి.టి. రహదారిని పరిశీలించారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన రహదారిలో తుది దశ పనులు సక్రమంగా చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. గుత్తేదారుల బిల్లులు అధికారులు ముందుకు పంపకుండా తమ వద్దే రెండు నెలలుగా పెండింగ్‌లో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జేసీబీకి వాహనానికి లాగ్ బుక్ నిర్వహించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంధన వినియోగంపై పక్కా లెక్క పత్రాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. రహదారి కొలతలు పట్టి విస్తీర్ణాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పనుల తుది దశలో నిర్లక్ష్యం చేయడం వల్ల రహదారుల నాణ్యత దెబ్బతింటుందని, ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. గుత్తేదారులు పనులను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని, నాణ్యత లోపాలు ఉంటే తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. ప్రజాధనాన్ని సమర్థవంతంగా వినియోగించాలని, ఇష్టానుసారం వ్యవహరిస్తే సహించబోమని కమిషనర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# దేశద్రోహుల దుష్ప్రచారాన్ని నమ్మకండి: మోదీ నాయకత్వంలో భారత్ సురక్షితం!

**- జిల్లా బిజెపి ఓ బి సి అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు ధ్వజమెత్తు.**



కర్నూలు నంది పత్రిక..... దేశంలో ఉంటూ పరాయి దేశాల ప్రయోజనాల కోసం పనిచేసే కొంతమంది దేశద్రోహులు, ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్రలు పన్నుతున్నారని జిల్లా బిజెపి ఓ బి సి అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, నిత్యావసర ధరలు, చమురు నిల్వలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.కుట్రపూరిత ప్రచారమే లక్ష్యంభారత ప్రభుత్వంపై, ముఖ్యంగా ప్రధాని మోదీపై బురద జల్లడమే లక్ష్యంగా కొంతమంది 'ఎధవలు' విపరీతమైన దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో చమురు, గ్యాస్ నిల్వలు అంతరించిపోతున్నాయని, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడతారని భయాందోళనలు సృష్టించడం వారి వంతు అయిందని ధ్వజమెత్తారు.

**నిల్వలకు కొదవ లేదు** ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల చమురు నౌకల రాకలో స్వల్ప జాప్యం జరగవచ్చని, కానీ దేశంలో దాదాపు రెండు నెలలకు సరిపడా ఇంధన నిల్వలు సిద్ధంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. "ప్రపంచమంతా ఇబ్బందుల్లో ఉన్నా, మోదీ గారి దార్శనికత వల్ల భారత్ ఆర్థికంగా, సామాజికంగా బలంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.మోదీపై విశ్వాసం ఉంచండి "భారత ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తి నరేంద్ర మోదీ. అటువంటి నాయకుడు ఉన్నంత కాలం దేశానికి ఎటువంటి డోకా లేదు. దళిత వ్యతిరేకులు, దేశ నాశనాన్ని కోరుకునే వారు చేసే పిచ్చి ప్రచారాలను ఎవరూ నమ్మకూడదు" అని లక్ష్మణ్ నాయుడు పిలుపునిచ్చారు.మన దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని ఆయన కోరారు.

# గుర్రపు డెక్కల నివారణకు ప్రత్యేక డ్రైవ్

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**నదుల్లో లార్విసైడ్ ఆయిల్, హైపో ద్రావణం పిచికారీ**



కర్నూలు నంది పత్రిక.... నగర పరిధిలో ఉన్న నదుల్లో గుర్రపు డెక్కల నివారణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఆయన సంకల్‌బాగ్ సమీపంలోని తుంగభద్ర నదిలో శుభ్రత పనులు, లార్విసైడ్ ఆయిల్ పిచికారీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిధిలో తుంగభద్ర, హంద్రీ, కేసీ కెనాల్ నదులు ఉన్నాయని, నదుల్లో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోయి రోగకారక దోమలు పెరగడానికి అనుకూల పరిస్థితులు ఉన్న ప్రదేశాల్లో ముందుగా శుభ్రత పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అనంతరం గుర్రపు డెక్కల నివారణకు డ్రోన్ సహాయంతో లార్విసైడ్ ఆయిల్ పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు అనంతరం హైపో ద్రావణాన్ని పిచికారీ చేస్తున్నట్లు వివరించారు. పది మంది సిబ్బంది, నాలుగు తెప్పలు, ఒక డ్రోన్ సహాయంతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, రెండు వారాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, డిఈఈ శ్రీనివాసన్, ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో కళాక్షేత్రం ఏర్పాటు చేయాలి - నాగరాజు



కర్నూలు నంది పత్రిక.... ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలు జిల్లా కేంద్రంలో కళాకారులకు ఉపయోగపడే విధంగా కళాక్షేత్రం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు శనివారం నడుస్తానికి సిఆర్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది సమావేశంలో పాల్గొన్న నాగరాజు మాట్లాడుతూ కలలకు రాయలసీమ పుట్టినిల్లుని ప్రజా సమస్యల పైన కళాకారులు ఈ గడ్డ నుండే గళం విప్పి ప్రజల పక్షాన నిలిచారని ఆయన కొడియారాలు అలాంటి కర్నూలు జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో కళాక్షేత్రం లేకపోవడం బాధాకరమన్నారు 1994లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి హయాంలో కళాక్షేత్రం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని అయితే ఇంతవరకు పాలకుల నిర్లక్ష్యం వల్ల అది కార్యరూపం దాల్చలేదని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి కళాక్షేత్రం ఏర్పాటు కోసం చరవచ్చు చూపాలని డిమాండ్ చేస్తూ, అదేవిధంగా పేద కళాకారులకు పింఛన్ ఇవ్వడంతో పాటు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి గృహ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున కళాకారులతో ఆందోళన నిర్వహించడం జరుగుతుందని ఈ ఆందోళన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ పాల్గొంటున్నారని కావున ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు శ్రీనివాసులు, డప్పు మాణిక్యం, మల్లికార్జున, మునెమ్మ, చందు, రాజశేఖర్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెలుగోడు 14 నంది పత్రిక:జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలంలో జనసేన పార్టీ కార్యాలయం నందు జండా ఆవిష్కరణ కార్యక్రమం మండల నాయకుడు శాలు భాషా ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్, ఆంజనేయులు, సారధి నరేంద్ర, మధు, తిరుపాల్ నాయక్, ఆచారి,నేమతుల్లా, చంద్రమోహన్, తిమ్మయ్య, మల్లికార్జున, ఈశ్వరయ్య, కళ్యాణ్ మస్తాన్ నిర్వహించారు. వరకు. అలాగే వీర మహిళలు రమీజాభి, శాలిబి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# సిఐటీయు రాష్ట్ర 17 వ మహాసభలను జయప్రదం చేయండి.





**సిఐటియు రాష్ట్ర మహాసభలకు సిపిఎం సంపూర్ణ సహకారం.**

**-సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్.**

బేతంచెర్ల మార్చి 14 ( నంది పత్రిక). ఏప్రిల్ 17 18 19 తేదీలలో నంద్యాల పట్టణంలో జరగ బోతున్న సిఐటియు 17వ రాష్ట్ర మహాసభల జయప్రదంనకు. సిపిఎం పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తూ కృషి చేస్తుందని సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. బేతంచెర్ల మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు బి. రామాంజనేయులు అధ్యక్షతన పార్టీ పట్టణ కమిటీ సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు హాజరయ్యారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో మూడవసారి అధికారులకు వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేసి,కార్మిక చట్టాలను రద్దు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా 8 గంటల పని విధానాన్ని పూర్తిగా ఎత్తివేసి 12 నుండి 18 గంటలు పని చేయాలని విధానాన్ని అమలు చేయడానికి పూనుకోగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇంకొక అడుగు ముందుకేసి,దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాకముందుకే,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 గంటల పని విధానాన్ని అమలు జరపాలని జీవోలు జారీ చేయడం సరైంది కాదని అన్నారు. నంద్యాల జిల్లా లో మొట్ట మొదటిసారిగా జరగబోతున్న సిఐటియు 17వ రాష్ట్ర మహాసభల సందర్భంగా,రాష్ట్ర నలుమూలల నుండి కార్మిక నాయకులు,మేధావులు హాజరై మహాసభలో తీర్మానాలను సిద్ధం చేసుకొని, కార్మిక హక్కులను కాపాడుకోవడానికి ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందని వారు అన్నారు.

అందులో భాగంగానే సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలకు సిపిఎం పార్టీ అన్ని విధాలుగా సహకరించి, విజయవంతం చేయడానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, పార్టీ నాయకులు జి శేబారాణి, బి. నాగేంద్రమ్మ, ఎస్. గుల్జార్ బి, జి వేణుగోపాల్, ఎస్కె భాష, సిహెచ్ మద్దిలేటి స్వామి,కె.రాజబాబు, నరసింహ,ఖాజా బాషా తదితర పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్త కు జనసేన అండ

**స్థానిక సంస్థల ఎన్నికలకు జన సైనికులు సిద్ధంగా ఉండాలి**

**జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా**

**జనసేన పతాకాన్ని ఎగరవేసిన చింతా సురేష్ బాబు**



కర్నూలు నంది పత్రిక... జనసేన పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం కర్నూల్ నగరం బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ కార్యాలయం ముందు జనసేన పార్టీ పతాకాన్ని ఎగరవేసిన జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు . అనంతరం పాణ్యం నియోజకవర్గ పరిధిలో నంద్యాల చెక్ పోస్ట్ సమీపాన మెగా సిరి ఫంక్షన్ హాల్ నందు జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో నిలబడ్డాం 2019లో బలపడ్డాం 2024లో ప్రతి జన సైనికుడు శక్తికి మించి పనిచేసి కూటమి అభ్యర్థులని గెలిపించుకున్నామని ఇదే శక్తితో క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించాలని అలానే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులో భాగంగా వచ్చే స్థానాల్లో నిలబడిన అభ్యర్థులను 100కు 100% గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పి.బి.వి సుబ్బయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, జనసేన వివిధ నియోజకవర్గాల సమన్వయకర్తలు హర్షద్, నల్లమల్ల రవికుమార్, చిప్పగిరి రాజశేఖర్, కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ ,జనసేన వీర మహిళ ప్రాంతీయ కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి హసీనా బేగం, షబ్బీర్, బజారి, జగదీష్, ధరణి మోహన్, సుధాకర్, సుమలత, అనిత శ్రీ, చంద్రమోహన్, రవికుమార్, ఎల్లప్ప, ఉషారాణి, ఝాన్సీ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి



వెలుగోడు, మార్చి 14 నంది పత్రిక: వెలుగోడు మండలం తిమ్మనపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గాజుల రమణ కుమారుని వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంబాల ప్రభాకర్ రెడ్డి, ఇలియాస్ ఖాన్, షంషీర్ అలీ, ఆరిఫ్, తిరుపం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సాదిక్, మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు,మరియు గ్రామస్థులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలి.

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.



కర్నూలు నంది పత్రిక....... పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది గానీ , వ్యక్తులు గానీ ఉండరాదు.ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ గారు ఆదేశించారు.పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలని, కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది పదవ తరగతి పరీక్షల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు , పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది లేదా వ్యక్తులు గానీ ఉండరాదని తెలిపారు.మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, లేదా వారికి ఎవరైనా సహకరించినా, వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డైలు 112 /100 కు గాని సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ తెలియచేశారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్.

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



కర్నూలు నంది పత్రిక.... ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి మార్చి 13 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 1,889 మంది పై , హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 1,763 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 79 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 1,686 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 2,223 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# పనితీరు మెరుగుపరుచుకుని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

## ప్రతి శాఖ సమన్వయంతో లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

## ప్రజల సంతృప్తి శాతాన్ని మెరుగుపరచండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, మార్చి 14(నంది పత్రిక):- జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనితీరును మరింత మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సానుకూలత, ముఖ్య అభివృద్ధి సూచికలు, నియోజకవర్గాల ప్రత్యేక సమస్యలపై జిల్లాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

**జిల్లా ర్యాంకింగ్‌లో ముందంజ** రాష్ట్రంలోని 28 జిల్లాలను పనితీరు ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించగా, నంద్యాల జిల్లా కాంపోజిట్ ర్యాంకింగ్‌లో 6వ స్థానంలో నిలిచి "లీడర్స్" కేటగిరీలో స్థానం సంపాదించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పురోగతిని మరింత వేగవంతం చేసి రాబోయే సమీక్షలలో ఇంకా మెరుగైన స్థానాన్ని సాధించేలా అన్ని శాఖలు కృషి చేయాలని సూచించారు.

**జిల్లా ఆర్థిక వృద్ధికి ప్రణాళికలు** రాష్ట్ర స్థాయి ఆర్థిక వృద్ధిలో నంద్యాల జిల్లా వాటాను పెంచేందుకు వివిధ రంగాల్లో సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో జిడిపి సహకారంలో 22వ స్థానంలో ఉన్న జిల్లా ప్రస్తుతం 18వ స్థానానికి చేరుకోవడం ప్రగతిని సూచిస్తుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జిల్లా ఆర్థిక వృద్ధిని మరింత పెంచే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

**వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి** జిల్లాలో వ్యవసాయ రంగంలో సానుకూల పురోగతి నమోదైందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది రూ.4,400 కోట్ల నుండి ఈ ఏడాది సుమారు రూ.7,500 కోట్లకు పెరిగినట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పెరగడంతో పాటు బీడు భూములను సాగులోకి తీసుకురావడం మరియు ద్విపంట సాగు ప్రోత్సాహం వంటి చర్యలు ఈ వృద్ధికి దోహదపడ్డాయని చెప్పారు.

**ఉద్యానవన రంగం అభివృద్ధి** ఉద్యానవన (హార్టికల్చర్) రంగం జిల్లాకు ముఖ్య ఆదాయ వనరుగా మారిందని, ప్రస్తుతం ఈ రంగం ద్వారా సుమారు రూ.7,000 కోట్ల ఆదాయం లభిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అధిక లాభదాయక పంటలు, ఆధునిక సాగు విధానాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించి ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

**ప్రజా సేవల నాణ్యతకు ప్రాధాన్యం**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రజలకు సులభంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ పంపిణీ, సంక్షేమ సేవలు మరియు ప్రజా సేవల అమలులో పారదర్శకత, సమయపాలన, మర్యాదపూర్వక సేవలు అందించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

**ప్రజా సౌకర్యాల మెరుగుదల** రవాణా, రోడ్లు, ప్రజా రవాణా సదుపాయాలు, పౌరసరఫరాలు, అన్న క్యాంటీన్లు వంటి సేవల్లో సమయపాలన, పరిశుభ్రత మరియు సేవా నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అందించే సేవలు సమర్థవంతంగా ఉండేలా శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వంలోని 33 శాఖల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించినప్పుడు కొన్ని శాఖల్లో ప్రజల సంతృప్తి కేవలం 35 శాతం మాత్రమే వుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన గూగుల్ షీట్‌లో టాప్ 10 ఉత్తమ మరియు అత్యల్ప పనితీరు కనబరుస్తున్న శాఖల వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద జిల్లాలో సుమారు 2,16,000 మంది లబ్ధిదారులకు ప్రతి నెల దాదాపు రూ.100 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నప్పటికీ, ప్రజల నుంచి 91 శాతం మాత్రమే సానుకూల స్పందన వస్తోందన్నారు. లోపాలను సరిదిద్ది ప్రజల సంతృప్తిని 98 శాతం పైగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో సుమారు 90 శాతం మంది మాత్రమే రేషన్ తీసుకుంటున్నారని, మిగిలిన 10 శాతం మంది ఎందుకు రేషన్ పొందడం లేదో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వలస వెళ్లిన వారు గుంటూరు వంటి ఇతర ప్రాంతాల్లో రేషన్ పొందే సౌకర్యం ఉన్నప్పటికీ, జిల్లాలో పంపిణీ శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం రేషన్ పంపిణీపై ప్రజల సంతృప్తి స్థాయి 84 శాతం మాత్రమే ఉందన్నారు.ఏపీఎస్ఆర్టిసి సేవల పనితీరును 90 శాతం కంటే ఎక్కువ స్థాయికి తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. అన్న క్యాంటీన్ల విషయంలో సమయపాలన, పరిశుభ్రత, వేడి ఆహారం వడ్డించడం వంటి అంశాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, నంద్యాలలో సెంట్రలైజ్డ్ కిచెన్ లేకపోవడంతో కర్నూలు లేదా కడప నుంచి ఆహారం రావడం వల్ల కొన్నిసార్లు వేడి తగ్గిపోవడం, వడ్డనలో ఆలస్యం జరుగుతున్నట్లు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్యాంటీన్ల స్థలాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో ఫీడ్‌బ్యాక్ రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా తక్కువ రేటింగ్ ఉన్న మొదటి 10 విభాగాలు (బాటమ్-10) మరియు 75 శాతం కంటే తక్కువ రేటింగ్ పొందిన శాఖలను గుర్తించి వాటి పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టిసి బస్ స్టేషన్లు, ఆర్‌ఓఆర్ సర్వే, పాట్‌హోల్స్, ట్రాన్స్‌పోర్ట్ ట్యాక్స్, వాహనం, యూరియా, ఇసుక, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు సారథి సేవలు ఉన్నట్లు తెలిపారు. అలాగే మైనారిటీ వెల్ఫేర్, టెంపుల్ సర్వీసెస్, ఏపీ ఎండోమెంట్స్, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్, శానిటేషన్ (ఎంఏ & యూడీ), కాలేజియేట్ ఎడ్యుకేషన్, హౌసింగ్, రిజిస్ట్రేషన్స్ మరియు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా తక్కువ పనితీరు కనబరుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. తక్కువ రేటింగ్ పొందిన అన్ని శాఖలు తమ పనితీరును మెరుగుపరచి ప్రజల నుంచి సానుకూల స్పందన పొందేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**విద్య మరియు సామాజిక రంగాలపై దృష్టి** పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల హాజరు, బోధన నాణ్యత, విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థుల అభ్యాస పురోగతిని తల్లిదండ్రులకు సమయానుకూలంగా తెలియజేయాలని తెలిపారు.

**శాఖల పనితీరు విశ్లేషణ** జిల్లాలోని వివిధ శాఖల పనితీరును కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగా విశ్లేషించి గ్రేడింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మంచి పనితీరు కనబరుస్తున్న శాఖలను అభినందిస్తూ, ఇతర శాఖలు కూడా ఉత్తమ ప్రమాణాలను సాధించేలా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని 50 శాఖల పనితీరును విశ్లేషించి వాటికి గ్రేడింగ్ ఇచ్చారని... సహకార, అటవీ మరియు ఆహార శుద్ధి శాఖలు అత్యల్ప పనితీరుతో 'సీ ' గ్రేడ్‌లో నిలిచాయన్నారు. మత్స్యశాఖ, సెకండరీ హెల్త్ మరియు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖలు 'దీ' గ్రేడ్‌లో ఉన్నాయని... మార్కెటింగ్, పశుసంవర్ధక, ఇంధన, ఇంటర్మీడియట్ విద్య, పౌరసరఫరాలు, ఫైనాన్స్, మైన్స్ అండ్ జియాలజీ, స్వచ్ఛాంధ్ర, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, సాంకేతిక విద్య మరియు సాంఘిక సంక్షేమ శాఖలు 'ఏ ' మరియు 'ఏ+' గ్రేడ్‌లలో నిలిచాయని కలెక్టర్ తెలిపారు.

**డేటా ఆధారిత పరిపాలన** పనితీరు అంచనాలకు సంబంధించిన మాస, త్రైమాసిక, వార్షిక డేటాను ఖచ్చితంగా నమోదు చేయాలని, అన్ని శాఖలు సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

**ప్రజలతో అవుట్‌రీచ్ కార్యక్రమాలు** ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి అందిన లబ్ధులను వివరించే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సమాచారం అందించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# గురురాజాలో అట్టహాసంగా ప్రీ నర్సరీ ముగింపు వేడుకలు





నంద్యాల సిటీ బ్యూరో మార్చి 14 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులకు ప్రీ నర్సరీ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు వేడుకలకు శ్రీ గురురాజా పాఠశాల గౌరవ సలహాదారులు శ్రీమతి పి. సింధు గారు, శ్రీమతి పి. రేవతి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రీ నర్సరీ చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారుల విచిత్ర వేషధారణలు, దేశ నాయకుల ఫ్యాన్సీ డ్రెస్, రైమ్స్ స్టోరీస్, నంబర్ గేమ్స్, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు ఇలా వివిధ రకాల కార్యక్రమాలతో విద్యార్థుల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఆడుతూ, పాడుతూ ప్లే వే మెథడ్ లో యాక్టివిటీ బేస్డ్ విధానంలో ప్రీ నర్సరీ ఉపాధ్యాయుల శిక్షణ అందించగా విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి స్కూల్ గౌరవ సలహాదారులు శ్రీమతి సింధు గారు, శ్రీమతి రేవతి గారు ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. విద్యార్థుల ప్రతిభ పాటలను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అన్నదాతలకు ఉగాది ముందే వచ్చింది

## తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి



పోరుమామిళ్ల / కాశీనాయన, మార్చి 14(నంది పత్రిక ) కాశినాయన మండలం తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈరోజు దిన పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ... సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వం, ఈ రోజు 'అన్నదాత సుఖీభవ' మూడవ విడత నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం అన్నదాతలకు చాలా ఆనందం కల్గించే విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమలు అవుతున్న ఈ పథకం మూడో విడత నిధులను శుక్రవారం మన సాయంత్రం సూరంపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అనేందుకు ఇది నిదర్శనం అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. మూడవ విడతగా 46.85 లక్షల మందికి కేంద్ర, రాష్ట్ర వాటా కలిపి ఒక్కో రైతు అకౌంట్లో రూ.6,000 జమ చేయనుంది అన్నారు. మూడో విడతగా రూ.2,676 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర వాటా రూ.1,874 కోట్లని, ఇప్పటికే రెండు విడతలు కలిపి 14 వేల రూపాయలను రైతులకు ప్రభుత్వం అందించింది అన్నారు. 2025 ఆగస్ట్ 2న మొదటి విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,174 కోట్లు, నవంబర్ 19న రెండవ విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,135 కోట్లు కలిపి రూ.6,309 కోట్లు రైతులకు అందించింది. ఒక్క ఏడాదిలోనే రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం రూ.8,985 కోట్లు అందించినట్లు అవుతుంది అన్నారు. ఇందులో రాష్ట్ర వాటా రూ.6,560 కోట్లు కాగా, కేంద్రం వాటా 2425 కోట్ల రూపాయలు ప్రకారం ఇవ్వడం జరిగింది అని రవీంద్రారెడ్డి అన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## ఆశించిన మార్పు కోసం సిద్ధాంతాల కోసం

## జన సైనికుడు పని చేయాలి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి14, నంది పత్రిక పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం నాడు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం తాలుకా జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, యువనేత ఇరిగెల భరత్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ పతాకాన్ని ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం 12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు, ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశించిన మార్పు కోసం, సిద్ధాంతాల కోసం ప్రతి జనసైనికుడు పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాబు హుస్సేన్, రత్నమయ్య, సజ్జల నాగేంద్ర, మిద్దె రాంపుల్లయ్య, దూదేకుల బాబు, మా భాష , బండి హరి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాలలో రెండు రోజుల టీవీ టెక్నీషియన్ శిక్షణా శిబిరం ప్రారంభం





**ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ సహకారంతో శిక్షణ శిబిరం ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి ,డాక్టర్ రవి కృష్ణ, టీవీ టెక్నీషియన్స్ సద్వినియోగం చేసుకోవాలి: మధుసూదన రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్, టీవీ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ నిర్వహణలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న నిపుణులు సయ్యద్ ఇక్బాల్**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 14 ( నంది పత్రిక ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్, టీవీ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో, అమరావతి ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ సహకారంతో,నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ నిర్వహణలో శనివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా టివి టెక్నీషియన్లకు రెండు రోజుల సాంకేతిక శిక్షణా తరగతుల శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రానిక్, టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న నిపుణులు సయ్యద్ ఇక్బాల్ అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజలను చేసి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ముందుగా టీవీ ని కనుగొన్న బైర్డ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ టీవీ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను తెలుసుకోవడం ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి టీవీ టెక్నీషియన్ కి ఇది గొప్ప అవకాశం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక నైపుణ్య శిక్షణ పొంది టీవీలు రిపేర్ కి వచ్చినప్పుడు లోపం ఎక్కడుందో సరిగా గుర్తించి, సత్వరమే తయారు చేసి ఇవ్వడం ద్వారా టెక్నీషియన్స్ పై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందన్నారు. టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యుల కుటుంబాలకు మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహిస్తామని, వారి సంక్షేమానికి, అభివృద్ధికి స్థానిక మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామన్నారు. టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన రెడ్డి, నంద్యాల జిల్లా సంఘం అధ్యక్షులు కన్నయ్య మాట్లాడుతూ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ముందుగా కర్నూలు, నంద్యాల జిల్లాలలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. శిక్షణ ఇస్తున్న సాంకేతిక నిపుణులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ టెలివిజన్ లు ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతతో రూపాంతరం చెందుతున్నాయని తదనుగుణంగా వాటి గురించి అవగాహన పెంచుకోవడం ప్రతి టీవీ టెక్నీషియన్ కి ఎంతో అవసరం అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,శిక్షణ ఇస్తున్న సాంకేతిక నిపుణులు సయ్యద్ ఇక్బాల్,రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ సంఘం అధ్యక్షులు కన్నయ్య, నంద్యాల టౌన్ సంఘం అధ్యక్షులు జయపాల్,ఆడియో విజువల్ సాంకేతిక నిపుణులు వెంకటేశ్వర రెడ్డి,ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ ప్రతినిధి సాగర్, సందీప్, శివ యాదవ్, వీరా రెడ్డి, రహీమ్ బైగ్, ఎల్లా గౌడ్ , , జిల్లా నలుమూలల నుండి వచ్చిన రెండు వందల మంది పైగా టీవీ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# జనసేన పార్టీని బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం**
**జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆకెపోగు రాంబాబు**



కర్నూలు నంది పత్రిక...జనసేన పార్టీని బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పురస్కరించుకుని జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం కోడుమూరు పట్టణంలో జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆకెపోగు రాంబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం కోడుమూరులో హాస్పిటల్లో ఉన్న పేషెంట్స్ కు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ ఉద్యమి, సాధక్ లు మరియు జనసైనికుల సమక్షంలో ముందుగా జనసేన పార్టీ జెండాను ఎగరవేసిన ఆకెపోగు రాంబాబు , దుర్గం బాలాజీ కోడుమూరు పట్టణంలో అందరి సమక్షంలో ఆనందంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకెపోగు రాంబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 2014 మార్చి 14 న జనసేన పార్టీ స్థాపించడం జరిగింది. ఈ సందర్భంగా 13 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి ఒక్క జనసైనికుడు ముందుకు తీసుకెళ్తూ జనసేన పార్టీని బలోపిత దిశగా పాటుపడాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ నాయకులు ప్రకాష్,కృష్ణ ,వినోద్ , మౌలాలి ,నాగరాజు రాజు ,దస్తగిరి బాలముని ,బాలచంద్ర ,గోపి ,సూర్యం,, రాంబాబు ,సుభాష్ మహేష్ బాబు, జనసైనికులు అనోక్, విజయ్, అమోస్ రాజ్, సంబరం శ్రీను, సంబరం రాజశేఖర్, హనుమంతు, రమేష్, మహేష్, చరణ్ కుమార్, పసుల రాజేష్ నాయుడు, సూరి, శివ, మురళి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .



# మార్చి 15న జరిగే ఎఫ్ ఎల్ ఎన్ ఏ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో, మార్చి14(నంది పత్రిక):- అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి 15న నిర్వహించబడనున్న "ప్రాథమిక చదువు మరియు సంఖ్యా నైపుణ్యాల అంచనా పరీక్ష" (ఫౌండేషనల్ లీటరసీ అండ్ నూమెరేసీ అసెస్మెంట్ )ను జిల్లావ్యాప్తంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా మండల స్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,62,235 మంది అభ్యాసకులను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేసినట్లు తెలిపారు. వీరి కోసం జిల్లాలో 1,368 పరీక్షా కేంద్రాలను గుర్తించగా, ప్రాథమిక పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో ఇన్విజిలేటర్లుగా అంగన్వాడీ టీచర్లు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను నియమించినట్లు వెల్లడించారు. ఈ పరీక్ష మార్చి 15న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడుతుందని, అభ్యాసకులు తమకు అనుకూలమైన సమయంలో పరీక్షకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మంచినీటి సదుపాయం, శానిటేషన్ వంటి మౌలిక వసతులను తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొదుపు సంఘాలు, శ్రామిక సంఘాల ద్వారా ప్రతి అభ్యసకునికి పరీక్షపై విస్తృతంగా అవగాహన కల్పించి, అందరూ తప్పనిసరిగా పరీక్షకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవోలు, ఏపీఎంలు మరియు ఇతర సంబంధిత అధికారులు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.పరీక్ష అనంతరం సమాధాన పత్రాలను సరిచేసి అవార్డ్ షీట్లలో మార్కులు నమోదు చేసి, వాటిని వెల్ఫేర్ అసిస్టెంట్లకు అందజేసి సంబంధిత యాప్‌లో అప్లోడ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. పరీక్షలో చదవడం, రాయడం, లెక్కలు అనే మూడు విభాగాల్లో ప్రతి ఒక్కటికి 50 మార్కులు చొప్పున మొత్తం 150 మార్కులు ఉంటాయని తెలిపారు. ప్రతి విభాగంలో కనీసం 17 మార్కులు సాధించిన అభ్యాసకులను ఉత్తీర్ణులుగా పరిగణిస్తారని, అదనంగా 5 గ్రేస్ మార్కులు కూడా వర్తిస్తాయని వివరించారు. అన్ని మండలాలకు నియమించిన స్పెషల్ ఆఫీసర్లు మార్చి 15న ఉదయం 10.00




గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తమ మండలాల్లో ఉండి పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తూ, అభ్యసకులు అందరూ పరీక్ష రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్, జడ్పీ సీఈఓ, డీఆర్డీఏ పీడీ, సెర్ప్ పీడీ, మెప్మా పీడీ, ఐసీడీఎస్ పీడీ, డీఈఓ, డిప్యూటీ సీఈఓ, డీపీఓ, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సీఎంఎంలు వయోజన విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య ధ్యేయం దేశ సామాజిక సేవే.

**స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు కలిసి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ.**



బేతంచెర్ల మార్చి 14 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండలంలోని గోరుమానుకొండ మోడల్ స్కూల్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగానికి చెందిన విద్యార్థులు వేసవి కాలంలోని ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, పరీక్షా సమయం పూర్తయిన తర్వాత,ఇంటికి వెళ్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు 'మజ్జిగ ప్యాకెట్లను' ఇచ్చి వాళ్ళ దాహార్తిని తీర్చడం జరిగింది. స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య లక్ష్య మైన దేశ సామాజిక సేవకోసం యువత ఎంతో ఆదర్శంగా ఒక లక్ష్యంతోపనిచేస్తున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ కు సంబంధించిన విద్యార్థులు తమ సొంత పాకెట్ మనీని ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల రూపంలో ఇచ్చి ఆదర్శంగా నిలిచారు . పాఠశాలలోని స్కౌట్స్ బాయ్స్ శిక్షణ ఉపాధ్యాయుడు మున్నా షేక్, గైడ్స్ గర్ల్స్ శిక్షణ ఉపాధ్యాయురాలు గంగిరెడ్డి మల్లేశ్వరి సహకారం, వారి ప్రోత్సాహంతో విద్యార్థులు మంచి క్రమశిక్షణతో పాఠశాల పట్ల బాధ్యత, శ్రమదానం, సామాజిక సేవ వంటి విషయాలలో ఆదర్శమైన శిక్షణను పొందుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాలు ప్రతి పాఠశాలకు విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పడంలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ప్రిన్సిపాల్ టీ.మరియ దాస్ తెలియజేశారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ విజేతలకు బహుమతులు

జూపాడుబంగ్లా :మార్చి: 14: (నంది పత్రిక) ఎస్ఎఫ్ఐ ఫిబ్రవరి నెల లో నిర్వహించిన ప్రజ్ఞా వికాస్ పరీక్ష లో నందికొట్కూర్ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు ఈరోజు బహుమతులు అందజేయడం జరిగింది. ప్రథమ బహుమతులు విజయవాడ స్కూల్ నందు బి.భవిత మరియు ద్వితీయ బహుమతి అటల్ రహిమాన్ సెయింట్ మేరీ స్కూల్ నందు ప్రథమ బహుమతి పి.రాజేష్ ద్వితీయ బహుమతి జి .కీర్తన శ్రీ చైతన్య స్కూల్ నందు ప్రథమ బహుమతి టీ.జీ. హిమకరన్ నాయుడు ద్వితీయ బహుమతి జి .సి .ఎస్. ప్రహర్షిత గెలుచుకున్న విద్యార్థులకు మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ప్రస్తుత మండల నాయకులు విజయవాణి సెయింట్ మేరీస్ శ్రీ చైతన్య స్కూల్ మేనేజ్మెంట్, ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు విద్యార్థులతో మాట్లాడుతూ మేము చదువుకునేటప్పుడు ఏడో తరగతికి కూడా పబ్లిక్ పరీక్ష



ఉండేదని ఇప్పుడు అది పోయి కేవలం పదో తరగతి మాత్రమే జరుగుతుందని అన్నారు.

అప్పట్లో బాగా కష్టపడి చదువుకునే వాళ్లమని కానీ ఇప్పుడు విద్యార్థులు మొబైల్ ఫోన్స్ కు, సోషల్ మీడియాకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఇవన్నీ పక్కనపెట్టి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని బాగా చదువుకుంటేనే ఈ సమాజంలో నీకంటూ ఒక స్థాయి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలానే పదవ తరగతి పరీక్షలకు ముందు విద్యార్థుల్లో భయం పోగొట్టడం కోసం ఈ టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ పరీక్ష విద్యార్థులకు ఉపయోగపడుతుందని చదివే చదువులో రాసే పరీక్షలు మెలకువలు తెలుస్తాయని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నందికొట్కూరు మండల కార్యదర్శి హరివర్ధన్, రేణుక, సునీల్ , తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో అతిథి వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష విరాళం.

**-ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.**



ఎస్.కొత్తూరు. నంది పత్రిక. మార్చి 14. ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష రూపాయలు శనివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. నంద్యాల నూనెపల్లెకు చెందిన కే. చంద్రమోళి, నాగలక్ష్మి దంపతులకు శ్రీ స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 1 లక్ష విరాళంగా సమర్పించారు. వారికి ఆలయ మర్యాదతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి, శాలువాలు, పూలమాలలు, శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి, కంకణ ధారణ, ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు



పోరుమామిళ్ల, మార్చి 14 (నంది పత్రిక):జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పోరుమామిళ్లలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మొదట పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు.అనంతరం సామాజిక సేవ కార్యక్రమంగా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే మజ్జిగ మరియు వాటర్ బాటిళ్లను పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల సేవే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య సతీమణి విజయలక్ష్మి,నగిరి రమణయ్య, రామాయణపు రామమోహన్, ఎక్కులూరి సిద్ధూ, బొల్లు వెంకటసుబ్బయ్య, పాతకడప సిద్ధయ్య, షేక్ ఇమ్రాన్, పిన్నం గురప్ప, ఆగిపోయిన బాలయ్య,వీరనారాయణచారి, పోరుమామిళ్ల మండల బీజేపీ అధ్యక్షుడు నారిశెట్టి నాగేంద్ర, రమణాచారి, తమ్మిశెట్టి రమణయ్య, చెన్నయ్య, అలాగే జనసేన నాయకుడు కీర్తిశేషులు రాళ్లపల్లె ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాజధానిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు

అమరావతిలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఈ పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో అండర్ గ్రౌండ్ వాటర్, స్టామ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తామని తెలిపారు. శనివారం అమరావతిలోని అనంతవరం, నెక్కలు గ్రామసభల్లో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు.

# ప్రజలకోసం...సమాజంలో మార్పు కోసం పుట్టిన పార్టీ" జనసేన"









**సినిమాల్లో కాదు,నిజజీవితంలో ప్రజలకోసం నిలబడిన నాయకుడు పవన్ కళ్యాణ్.**

**విలువలతో కూడిన సేవచేసే రాజకీయ పార్టీ.**

**ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 14 ( నంది పత్రిక ). ప్రజలకోసం,సమాజంలో మార్పుకోసం పుట్టిన పార్టీ జనసేన పార్టీ,కేవలం సినీ ప్రపంచంలో కాకుండా నిజజీవితంలో సైతం ప్రజల సేవ కోసం ఆర్తపడే నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని నంద్యాల జనసేన నాయకులు భవనాసి శ్రీనివాసులు ( వాసు ) పేర్కొన్నారు.నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయం లో జనసేన నాయకులు భవనాసి వాసు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండాను ఆవిష్కరించి ,జన సైనికులు,వీర మహిళల సమక్షంలో భారీ కేకు కట్ చేశారు.అంతకు ముందు సి ప్రథమ నందీశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి,పరివర్తన లైఫ్ సెంటర్ లో విద్యార్థులకు అన్నదానం చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశములో భవనాసి శ్రీనివాసులు ( వాసు ) మాట్లాడుతూ జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ప్రజలకోసం,సమాజంలో మార్పు కోసం జనసేన పార్టీ ఉద్భవించిందన్నారు.ప్రజల సమస్యలు,రైతు సమస్యలు,యువత ఆశయాలు తో పాటు ప్రజల శ్రేయస్సుకోసం ప్రత్యామ్నాయ పార్టీ నీ పవన్ కళ్యాణ్ తీసుకొచ్చి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు.సినిమాలోనే కాకుండా నిజజీవితంలో సైతం ప్రజలకోసం నిలబడి ప్రజల నాయకుడిగా ఆదరణ పొందుతున్నారన్నారు.ఆయన చెప్పిన మాటలు ప్రతి ఒక్కరు పాటిస్తున్నామన్నారు.రాజకీయాలు పదవులకోసం కాదు సేవ కోసం అని నిరూపించారన్నారు.జనసేన పార్టీ పెట్టీ న 13 ఏళ్లలో ఎన్నో అవమానాలు పడినా ,కార్యకర్తల కష్టాలను కళ్ళారా చూసి జనసేన పార్టీ నీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు.పవన్ కళ్యాణ్ ఆలోచనలు, సిద్ధాంతాలు ముందుకు తీసుకొని పోతామన్నారు.జనసేన ఉద్యమి కార్యక్రమం ఈ నెల 17 వరకు కొనసాగుతుందని,ఇంకా ఎవరైనా మెంబర్ షిప్ తీసుకొని వారికి మంచి అవకాశం అన్నారు. మారాసు గురు బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ సేవా భావాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడమే మా లక్ష్యం అన్నారు.జనసేన పార్టీ ఉద్యమీ ఫిబ్రవరి 16 న మొదలు పెట్టామని మార్చి 10 వరకు ఉండేదని అభిమానుల కోరిక మేరకు మార్చి 17 వరకు కొనసాగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జనసేన పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు.పిఠాపురం లో ఆయనకు వచ్చే జీతం సైతం పేద ప్రజలకు అందించిన మహనీయుడన్నారు.రోడ్లు,పల్లె బాట,అడవి తల్లి బాట తో ముందుకు సాగుతున్నారన్నారు.దండు మురళి మాట్లాడుతూ దేశంలో కనివిని ఎరుగని రీతిలో రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.ఎన్నికల్లో పోటీ చేసిన స్థానాల్లో నూటికి నూరు శాతం విజయం సాధించిన పార్టీ ఒక్క జనసేన పార్టీ అని గుర్తు చేశారు.ప్రజాసేవలో పవన్ కళ్యాణ్ ముందుకు సాగిపోతున్నారని అన్నారు.జన సైనికులు సంస్థాగత ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ,మరో సారి చరిత్ర సృష్టిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.రాము మాట్లాడుతుకుల మతాలకు అతీతంగా,భాషలను గౌరవించడం,సంస్కృతి,సంప్రదాయాలు కాపాడడం,అవినీతి పై రాజీలేని పోరాటం,పర్యావరణ ,పరిరక్షణ,అభివృద్ధి,ప్రత్యతని విస్మరించి జాతీయ వాదం ,విలువలతో కూడిన రాజకీయం చేయడమే జన సేన పార్టీ లక్షం అన్నారు.ప్రజలు ఇచ్చిన బాధ్యతను విస్మరించకుండా అభివృద్యే ద్యేయంగా చేస్తున్నారని అన్నారు.రాజకీయాల్లో జవాబుదారీ తనంగా స్పందించే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు.అనంతరం జనసైనికులకు,విరమహీళలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు ,అభిమానులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# రష్యాలో సత్తా చాటిన రుద్రవరం వాసి.









రుద్రవరం ప్రతినిధి మార్చి 14 (నంది పత్రిక): మండల కేంద్రం రుద్రవరం లోని చాకలి పేటకు చెందిన పక్కీరయ్య అంతర్జాతీయ వేదికపై తెలుగు గడ్డ గర్వపడేలా అరుదైన విజయాన్ని సాధించారు. రుద్రవరం వంటి మారుమూల గ్రామం నుండి రష్యా రాజధాని మాస్కో వరకు సాగిన ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. ప్రస్తుతం మాస్కోలోని సిటీ హైస్కూల్‌లో జంప్ రోప్ ట్రైనర్‌గా విశేష సేవలు అందిస్తున్న ఆయన, తన ప్రతిభకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన "ఉత్తమ జంప్ రోప్ ట్రైనర్ అచీవ్‌మెంట్ అవార్డు"ను అందుకున్నారు. ఈ సందర్భంగా పక్కీరయ్య మాట్లాడుతూ, "మన ఊరి మట్టిలో ఆడుకుంటూ పెరిగిన నాకు, ఈరోజు మాస్కో వంటి అంతర్జాతీయ వేదికపై ఈ గౌరవం దక్కడం కలలా అనిపిస్తోంది క్రమశిక్షణతో కష్టపడితే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చుని, ఈ పురస్కారాన్ని నా తల్లిదండ్రులకు మరియు నా గ్రామం రుద్రవరం ప్రజలకు అంకితం ఇస్తున్నాను" అని తన సంతోషాన్ని పంచుకున్నారు.

# కర్నూలులో విషాదం

## ఇద్దరు బిడ్డలతో కలిసి తల్లి ఆత్మహత్య

### గార్గేయపురం గ్రామ చెరువులో దూకి

### ముగ్గురు మృతి కుటుంబ కలహాలే కారణమా?





కర్నూలు నంది పత్రిక....కర్నూలు జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో తల్లి తన ఇద్దరు చిన్నారులతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారండ గార్గేయపురం గ్రామానికి చెందిన రాజేశ్వరి (35) తన ఇద్దరు పిల్లలు అబ్రహం (3), సుకుమార్ (6)తో కలిసి గ్రామ చెరువులో దూకి ప్రాణాలు తీసుకుంది. కుటుంబ కలహాల కారణంగా రాజేశ్వరి కొంతకాలంగా తన పుట్టింట్లోనే ఉంటున్నట్లు సమాచారం. భర్తతో ఉన్న మనస్పర్థలు, కుటుంబ సమస్యల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన రాజేశ్వరి ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్థులు భావిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థుల సహాయంతో చెరువులో నుంచి మృతదేహాలను వెలికితీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలే ఈ విషాదానికి కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.



# సామాజిక సేవలో హాని ఫౌండేషన్ అధినేత్రి హానివర్షారెడ్డి



## పుట్టినరోజు సందర్భంగా వారి సేవలపై ప్రత్యేక కథనం

కర్నూలు నంది పత్రిక..... మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో సమాజంలో కూడు గూడు లేని నిరుపేదలకు నా వంతుగా సేవ చేయాలనే ఒక దృఢమైన సంకల్పంతో గత రెండు సంవత్సరాల క్రితం హాని ఫౌండేషన్ స్థాపించి అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు మన్ననలు పొందడం జరిగింది.నిత్యాన్నదానంకర్నూలు నగరంలో నిరంతరం రోజు తిండి లేక పస్తులున్న ప్రజల కొరకు ఆమె హృదయం చలించిపోయింది రైల్వే స్టేషన్ ఎదురుగా మరియు అనేక ప్రాంతాల్లో ఒక పూట అన్నం దొరకక అల్లాడిపోతున్న ప్రజలను చూసి వీరి కొరకు నేను ఏదైనా చేయాలని ఆమె హృదయంలో నుండి పుట్టుకొచ్చిందే అన్నదాన కార్యక్రమం ఆ కార్యక్రమం చేయాలని తలచి దాతల సహకారంతో నిత్యాన్నదానం చేస్తూ రోజూ నిరుపేదల ఆకలి తీరుస్తూ వారికి హాని అమ్మగా పేరుంది వస్త్రాధానం కర్నూలు నగరంలో నేటికీ బక్క చిక్కని డొక్కలతో ఒంటిపై వస్త్రం లేని అనేకమంది నిరుపేదలను చూసి తన మనసు కృంగిపోయింది అలాంటి వారి కొరకు నేటి ఆధునిక భారతదేశంలో కనీస అవసరాలు తీర్చుకోలేని వస్త్రాలు లేని వారి కొరకు నా వంతుగా నేను సహాయము చేయాలని ఒక దృఢమైన సంకల్పంతో దాతల సహకారంతో వస్త్ర హీనులుగా ఉన్న పేదలకు వస్త్ర దానం చేస్తూ ఒక అమ్మగా పేరుంది వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులు కొరకు కొన్నిచోట్ల వృద్ధులు కొరకు ఆశ్రమం లో కూడా ఇబ్బందులు గుర్తించి దాతలు సహకారం తో గ్యాస్ సిలిండర్ ఇంకా కావలసిన కనీస అవసరాలు తీర్చడం ఆనంద దాయకంగా ఉందని తెలిపారు . భక్తులు కొరకు సేవకార్యక్రమాలు శివరాత్రి సందర్భంగా పాదయాత్ర చేస్తున్న భక్తులకు ఇంకా అనేకమంది కర్ణాటక ప్రాంతం నుండి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు నా వంతుగా ఏదైనా



చేయాలని ఒక తలంపుతో సంకల్పంతో మజ్జిగ ప్యాకెట్లు వాటర్ బాటిల్ అన్నదాన కార్యక్రమాలు చేస్తూ వారి దప్పిక ఆకిలి తీర్చిన ఒక ఆదర్శమూర్తి అని చెప్పుకోవచ్చు.ఆమె మాటల్లో అనేక అనుభవాలను గుర్తు చేసుకుంటూ తాను చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలకు నిరంతరం వెన్నుదన్నుండి నడిపించే తన స్నేహితులను రాజు మరియు మహేష్ వారి సహకారం మరువలేనిది అంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేయాలని ఆశ ఉందంటూ అదేవిధంగా ఆశ్రయం లేని అనాధలకు వృద్ధులకు ఒక ఆశ్రమాన్ని నిర్మించి వారికి సేవ చేయడం నా ఆశయం అంటూ ఆమె చెప్పుకొచ్చారు ఆమె ఆలోచనలు ఆశయాలు నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నంద్యాల జిల్లాలో మిన్నంటిన జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

## వీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్" గర్జనతో మారుమోగిన వేదిక



నంద్యాల సిటీ బ్యూరో మార్చి 14 ( నంది పత్రిక )నంద్యాల జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్ "గర్జనతో మొదలైన వేడుకలు.జనసైనికులు ,నాయకులు వీరామహిళలు కేక్ కటింగ్ చేసుకొని, మిఠాయి పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్బంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూదేశ, రాష్ట్ర రాజకీయలో మార్పు, సమాజశ్రేయస్సు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎర్పడిన పార్టీ జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు ఉపిరిగా మర్చికొని సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రతి జనసైనికుడికి, వీరమహిళలకు, నాయకులకు అభినందనలు తెలిపారు. నంద్యాల జిల్లా జనసేన పార్టీ బలోపేతానికి రాచమడుగు సోదరులు మరింత బలంగా కృషి చేస్తాం అనీ అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్బంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దేవనగర్ జనసేన నాయకులు రాచమడుగు రాంబాబు, సంజీవరాయుడు,శివశేఖర్,హరిజనవాడ నాయకులు ఠాగూర్,సుంకన్న,చిన్న,సర్దార్ రవి, ఫరూక్ సయ్యద్,ఫయాజ్,దుర్గ ప్రసాద్ వీరామహిళాలు తదితరులు పాల్గొన్నారు..



# "రైతన్న మీకోసం" వారోత్సవాలను విజయవంతం చేయండి.



వెలుగోడు, మార్చి 14 నంది పత్రిక: వెలుగోడు మండల రైతులు "రైతన్న మీకోసం" వారోత్సవాలను విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారిణి స్వాతి తెలిపారు. వెలుగోడు మండలంలో ఈ నెల 16 నుంచి 18 వరకు మరియు 23 నుంచి 25 వరకు ఈ వారోత్సవాలు నిర్వహించనున్నారు ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం 9 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ సభ్యులు గ్రామాల వారిగా రైతు కుటుంబాలను సందర్శించి వ్యవసాయం మరియు అనుబంధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అవగాహన కల్పించనున్నారు.ఒక క్లస్టర్ పరిధిలో మూడు రైతు కుటుంబాలను కవర్ చేయడం , ప్రతిరోజు 30 క్లస్టర్లలో మొత్తం 90 మంది రైతు కుటుంబాల సభ్యులను కమిటీ సందర్శించి పథకాల వివరాలు తెలియజేయగలరు. ఈ వారోత్సవాల్లో రైతులు పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆమె తెలిపారు.

# బాలవక్త పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి ఘన సన్మానం.



కేసముద్రం, మార్చి 14(నంది పత్రిక): మహబూబాబాద్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి 'బాలవక్త' పోటీలలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించిన శ్రీవివేకవర్ధిని విద్యార్థినిని పాఠశాలలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీవీరభద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలవక్త పోటీలలో కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని గోవిందు శ్రీవిద్య డిజిటల్ విద్య వరమా, శాపమా అనే అంశంపై ప్రసంగించి ద్వితీయ స్థానం సాధించింది. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వేదికలపై తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. శ్రీవిద్య సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థినికి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లి తిరుణాలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం



నంద్యాల సిటీ బ్యూరో మార్చి 14 ( నంది పత్రిక ) గోస్పాడు మండలం, సాంబవరం గ్రామంలో వెలసియున్న శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవ ఆహ్వాన పత్రికను నంద్యాల మంత్రి గారి క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి సాంబవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు శనివారం అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని గ్రామంలో శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని. పండుగ రోజున ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన "ఎద్దుల బల ప్రదర్శన" (బండ లాగుడు పోటీలను) ప్రారంభించవలసిందిగా మంత్రి ఫరూక్ గారిని సాంబవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి , సాంబవరం గ్రామ మాజీ సర్పంచ్ జూపల్లి రామగోపాల్ రెడ్డి , టిడిపి నాయకులు జూపల్లి రామ భూపాల్ రెడ్డి ,జూపల్లి వెంకటరమణారెడ్డి , వాల్మీకి సంఘం సభ్యులు ఎస్ ఆదినారాయణ ,గోపవరం చంద్రుడు ,ఎం వెంకటయ్య చెన్నూరు నాగేంద్ర ,కొత్తపల్లి నాగలింగం ,కడియాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో గృహావసరాల కోసం వంటగ్యాస్ కొరత లేదు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 14 నంది పత్రిక** ప్రస్తుతం గృహ అవసరాలకు సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ గ్యాస్ సరఫరా కొంత తగ్గడంతో రెస్టారెంట్లు, హోటళ్లు మరియు ఇతర వాణిజ్య సంస్థలు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా కొనసాగుతున్నదని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో గ్యాస్ బుకింగ్‌కు 25 రోజుల గడువు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం గృహ అవసరాలకు బుక్ చేసిన రెండు రోజుల్లోనే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 49 గ్యాస్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయని, అందులో హెచ్‌పీసీఎల్‌కు 24, ఐఓసీఎల్‌కు 20, బీపీసీఎల్‌కు 5 ఏజెన్సీలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లాలో సుమారు 56 వేల బుకింగ్స్ పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం 23,335 గ్యాస్ రీఫిల్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనంగా ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు 32,392 సిలిండర్ల కోసం ఇండెంట్ పెట్టినట్లు చెప్పారు. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భయాందోళనల కారణంగా వినియోగదారులు సాధారణం కంటే మూడు రెట్లు ఎక్కువగా గ్యాస్ బుకింగ్స్ చేస్తున్నారని తెలిపారు. గ్యాస్ కొరత ఉందనే వదంతులను నమ్మకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఇప్పటికే ఒక సిలిండర్ ఉండగానే మరో సిలిండర్ బుక్ చేయడం వల్ల కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడు తున్నదని తెలిపారు. అధికారులు నిర్వహించిన తనిఖీలలో వాణిజ్య సంస్థల్లో అక్రమంగా వినియోగిస్తున్న 93 గృహ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని 6ఏ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రజల గ్యాస్ సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 81216 76653 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెంబర్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని అవకాశంగా తీసుకుని గ్యాస్ రశీదులో ఉన్న ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్పిటల్స్, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, విద్యాసంస్థలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుతం కమర్షియల్ గ్యాస్ సరఫరా కొంత తగ్గడంతో చిన్న హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూసివేయడం లేదా ప్రత్యామ్నాయ వంట సామాగ్రిని ఉపయోగిస్తూ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు..



# దుకాణాలు వాణిజ్య సంస్థలు రోజుకు 24 గంటలు తెరిచి ఉంచవచ్చనే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి. సిఐటియు డిమాండ్.

**వెలుగోడు మార్చి 14 నంది పత్రిక:** రాష్ట్రంలో దుకాణాలు వాణిజ్య సంస్థలు రోజుకు 24 గంటలు తెరిచి ఉంచవచ్చునని కార్మిక శాఖ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు సిఐటియు ఆవాజ్ నాయకులు మహమ్మద్ రఫీ సిఐటియు వెలుగోడు మండల కార్యదర్శి వి నాగమోహన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వము ఇటువంటి ముఖ్యమైన అంశాలపై కనీసం కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు ఇప్పటికే షాపులు సంస్థల్లో పని చేసే కార్మికుల పనిగంటలను ఎనిమిది నుండి పది గంటలకు పెంచిందని తెలిపారు అదే సమయంలో వారానికి 48 గంటలు పనిచేస్తే సరిపోతుందని తెలిపారు కానీ 10:00 పని చేస్తే అదనంగా ఒకరోజు సెలవు వస్తుందని మాత్రం ఎక్కడా పేర్కొనలేదని చెప్పారు రోజుకు 10 నుండి 12:00 గంటలుడబుల్ ఓటి లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు 24 గంటలు సంస్థలు షాపులు తెరిచి ఉన్నట్లయితే ఎనిమిది గంటల పని విధానం ప్రకారం మూడు సూక్తులు ఉండాల్సి ఉంటుందన్నారు అప్పుడు కనీసం ఆ పద్ధతిని కూడా పేర్కొనకుండా పని చేయమనడం కార్మికులను కట్టు బానిసలుగా మార్చడమే అన్నారు 48 గంటలు దాటితే ఓటికి అర్హత ఉంటుందని చెప్పడం కార్మికులను మోసపుచ్చడమేనని తెలిపారు షాపులు సంస్థలకు రిజిస్ట్రేషన్ రెన్యువల్సు లేకుండా కేవలం ఒకసారి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే చాలని చెప్పడం కూడా కార్మిక చట్టాలు పాటించని యజమానులను రక్షించడానికే నని వారు అన్నారు కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం వల్ల దేశంలో ఉన్న కార్మిక వర్గానికి బిజెపి ప్రభుత్వం మోసం చేయడమే కాకుండా ఉన్న హక్కులను తీసివేసి ఎక్కువ పని గంటలు చేయిస్తూ కార్మికుల శ్రమను దోచుకోవడానికి యజమానులకు కార్మికులను అప్పగించడమేనని వారన్నారు. కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం అమలుపరచని యజమానులపై చర్యలు తీసుకునే అవకాశం లేకుండా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయి. కోట్లాదిమందిగా ఉన్న అసంఘటిత రంగా కార్మికుల సంక్షేమం గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. యజమానుల సంక్షేమమే తమ బాధ్యతగా ఈ ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయి కార్మికులకు నష్టం చేసే 24 గంటలు షాపులు దుకాణాలు తెరిచి ఉంచాలని ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాలతో చర్చలు జరిపి కార్మికుల హక్కులను కాపాడే విధంగా కూటమి ప్రభుత్వం పని చేయాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సమాజంలో ఉన్న సమస్యలపై కూడా అవగాహన పెంపొందించుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలి.







### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 14 నంది పత్రిక** డా. బి.వి. రాజు ఫౌండేషన్ మరియు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యలో అన్ని బ్రాంచ్‌లు సమానమైన ప్రాధాన్యత కలిగినవేనని విద్యార్థులకు సూచించారు. ఏ విభాగంలో చదివినా కృషి, ప్రతిభ, పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సమాజంలో ఉన్న సమస్యలపై కూడా అవగాహన పెంపొందించుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.విద్యార్థులు సాంకేతిక విద్యను సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించాలని, సృజనాత్మక ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రోత్సహించారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని, అందుకు తగిన విధంగా విద్యార్థులు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు మాట్లాడుతూ భీమవరం విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించిన 18వ వార్షిక దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. తక్కువ కాలంలోనే విద్యా రంగంలో విశేష పురోగతి సాధించిన విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల అడ్మిషన్లలో మూడో స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యా విజయాలతో పాటు క్రీడా రంగంలో కూడా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని చెప్పారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కళాశాలలో సంవత్సరం పొడవునా అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ డే, మ్యాథమేటిక్స్ డే, ఇన్నోవేషన్ డే, స్టార్టప్ మరియు ఇన్నోవేషన్ కార్యక్రమాలు, అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత గల పలు దినోత్సవాలను ఉత్సాహంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి సహకరించిన మేనేజ్‌మెంట్‌కు, అంకితభావంతో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బందికి, అలాగే తమపై విశ్వాసం ఉంచిన తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్య, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు..

# జిల్లాలో నిరక్షరాస్యత నిర్మూలనకు మార్చి 15న నిర్వహిస్తున్న పరీక్షల్లో నూరు శాతం పరీక్షలకు హాజరై అక్షరాస్యత సాధించాలి:

### జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్: మార్చి 14, నంది పత్రిక**



అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యత నిర్మూలనకు మార్చి 15న జిల్లాలో నిర్వహిస్తున్న ఫైనల్ పరీక్షల్లో లెర్నస్ అందరూ నూరు శాతం పరీక్షలకు హాజరై అక్షరాస్యత సాధించాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో గత సంవత్సరం సెప్టెంబర్ 8న ప్రారంభించినట్లు ఆమె పేర్కొన్నారు. డీఆర్‌డీఏ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ మరియు మెప్మా శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలు, పురుషులను గుర్తించి మొత్తం సుమారు 69 వేల మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసినట్లు తెలిపారు. వారికి ఆరు నెలల కాలంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి చదవడం, రాయడం వంటి ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలను నేర్పించామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్ (ఫ్లీచీఛా) తుది పరీక్షలను రేపు మార్చి 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో అందరూ పాల్గొని అక్షరాస్యత సాధనలో జిల్లాను ముందంజలో నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి కే.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 568 పరీక్షా కేంద్రాలును పాఠశాలల్లో ఏర్పాటుచేసి ఈ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 2,295 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు చెప్పారు. మొత్తం 68,865 మంది లెర్నర్స్ ఈ పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించబడతాయని, పరీక్షలు సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలనలో జిల్లా మంచి ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు, వాలంటీర్లు, శిక్షకులు సమన్వయంతో పని చేస్తున్నారని, లెర్నర్స్ అందరూ నూరు శాతం పరీక్షలకు హాజరై అక్షరాస్యత సాధించాలని కోరారు.

# అభివృద్ధి పథంలో డోన్: టీటీడీ కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల





**నంది పత్రిక –డోన్** డోన్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన ప్రధమ లక్ష్యమని శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఉడుములపాడులో టీటీడీ కళ్యాణ మండపం ప్రారంభంమండల పరిధిలోని ఉడుములపాడు గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే కోట్ల ఘనంగా ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ రిబ్బన్ కత్తిరించి ఈ భవనాన్ని భక్తులకు, ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు శు భకార్యాల కోసం పట్టణాలకు వెళ్లే ఇబ్బంది లేకుండా, తక్కువ ఖర్చుతో అత్యాధునిక వసతులు కల్పించడమే ఈ మండపం ఉద్దేశం. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం డోన్ మండలం ఓబులాపురం గ్రామంలో శ్రీ జేరికొండ రంగస్వామి జాతరను పురస్కరించుకొని నిర్వహించిన ఎద్దుల బండల లాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన ఇటువంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డోన్ పట్టణంలోని శ్రీరామ టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూడా కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు.ఈ కార్య క్రమంలో వలసల రామకృష్ణ, ఫణి రాజ్, భాస్కర్ నాయుడు, ఓబులాపురం శేసిరెడ్డి, ఆలా మోహన్, నేరేడుచర్ల వెంకటేష్, లక్ష్మీనారాయణ,ఖాజాపీర్, కొంగనపల్లి మధు,శేష్ ఫణి గౌడ్,రమణ గౌడ్, ఆర్ ఈ నాగరాజు,పరమేశ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సర్పంచ్ ను సన్మానించిన సిఐ సత్యనారాయణ.



**కేసముద్రం, మార్చి 14(నంది పత్రిక):** గ్రామ ప్రజల రక్షణ కోసం సర్పంచ్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కేసముద్రం సర్కిల్ ఇన్స్ పెక్టర్ వై.సత్యనారాయణ అన్నారు. శనివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన రాము తండ సర్పంచ్ భూక్య మీటు నాయక్ ను కేసముద్రం సిఐ ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ లో సన్మానించారు. రాము తండ గ్రామ పంచాయతీ పరిధిలో 6 సోలార్ సీసీటీవీ కెమెరాలు గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొని ఏర్పాటు చేశారు. సీసీటీవీ కెమెరాలు శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, అసాంఘిక కార్యక్రమాలకి అడ్డుకట్ట, గ్రామ ప్రజల భద్రత కి సీసీటీవీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. మీటు నాయక్ ను ఆదర్శంగా తీసుకుని మండలం లోని మిగితా సర్పంచులు, ఇతర ప్రముఖులు అందరూ చొరవ తీసుకొని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి గ్రామంలో నేను సైతం అంటూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.



# గోమాతకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన సర్పంచ్ యనమల సుధాకర్



**పోరుమామిళ్ల, మార్చి 14 (నంది పత్రిక):** పోరుమామిళ్ల పట్టణంలోని గాంధీ బొమ్మ సమీపంలో రంపాడు రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో గోమాత మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఘటనాస్థలికి చేరుకుని గోమాతకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా గోమాతకు పసుపు, కుంకుమలతో పూజలు చేసి పూలమాలలు వేసి, అనంతరం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. భారతీయ సంస్కృతిలో గోమాతకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ గౌరవంతో చివరి సంస్కారాలు నిర్వహించడం స్థానికుల ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, జంతువుల పట్ల కరుణ చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సర్పంచ్ యనమల సుధాకర్ చేసిన ఈ చర్యకు గ్రామ ప్రజలు అభినందనలు

## సోదర భావానికి ప్రతిక రంజాన్ మాసం... మర్కత్ మసీదు చైర్మన్ ఖాజా మొయిద్దీన్ ...




**సిరివెళ్ల (నంది పత్రిక )** పవిత్ర రంజాన్ మాసానికి సోదర భావానికి ప్రతిరూపమని బోయలకుంట్ల మర్కస్ మసీద్ చైర్మన్ ఖాజా మొద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిలకుంట్ల గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు తర్వాత పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రేమ, కరుణ, శాంతి, సహనం లాంటి ఆచరణలు ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఉంటాయన్నారు. సమాజంలోని ప్రతి ముస్లిం ఎంతో నియమనిష్టాలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ, ఆధ్యాత్మిక చింతనతో 30 రోజులు కఠోర దీక్షలు పాటించడం స్ఫూర్తి దయా కాయమన్నారు. ముస్లిం సమాజ పత్రానికి పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఇది సమాజంలో బీద సాధన పట్ల సానుభూతి వహించాలని నిర్దేశిస్తున్నదని తెలిపి అందరికీ ముందస్తుగా మరొకసారి మర్కస్ మసీద్ చైర్మన్ ఖాజా మొయిద్దీన్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు నిర్వాహకులకు మసీదులకు చైర్మన్ లకు ముస్లిం సోదరి సోదరీమణులు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలు తనికి

### -ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

### మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల హాస్టల్ ఆకస్మిక తనిఖీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి14, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో సోమవారం నుండి జరుగబోయే పదవ తరగతి పరీక్షల కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తనిఖీ చేశారు. పలు పాఠశాలలోని పరీక్ష హాల్ లలో ఫ్యాన్లు లైటింగ్ సదుపాయాలు సరిగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాల్లో 10వ తరగతి పరీక్ష కేంద్రల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది కలగకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలాగా, అలాగే ఎండల తీవ్రత అధికంగా ఉండటం వలన ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటిని ఏర్పాటు చేసేలాగా సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల హాస్టల్ లను తనిఖీ చేయడం జరిగిందని, ఫుడ్ విషయంలో కంప్లైంట్ లు రావడం జరిగిందని వీటన్నింటినీ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.



## ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలి ఎస్సై మధుసూదన



**సిరివెళ్ల (నంది పత్రిక)** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిరివెళ్ల ఎస్సై మధుసూదన కోరారు. వాహనదారులు రోడ్లపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ఎస్సై మధుసూదన చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ఇంటర్మీడియట్ పరీక్షలు అయినందున విద్యార్థులు సెలవులు ఉండడంతో వాహనాలతో రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ద్విచక్ర వాహనదారుడు రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎలిమెంట్ పెట్టుకోవాలని సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని కారు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా పెట్టుకోవాలని చెప్పారు. పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ధైర్యంగా ఇష్టపడి శ్రద్ధతో సమయపాలన పాటిస్తూ పరీక్ష రాయాలని వారు కోరారు.

## ముస్లిం మత పెద్దలకు దుస్తులు పంపిణీ

### ఇఫ్తార్ విందుకు మత పెద్దలను ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె మార్చి 14నందిపత్రిక** పవిత్ర రంజాన్ మాసంలో మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ,శనివారం బనగానపల్లె వ్యాప్తంగా ఉన్న పలు మసీదులను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలైన మౌజామ్, ఇమామ్‌లకు దుస్తులు అందజేసి వారి ఆశీర్వాదం పొందారు.అదే విదంగా పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం మైనార్టీ సోదరుల కోసం బీసి జనార్దన్ రెడ్డి ప్రతీ ఏడాది తన సొంత నిధులతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో రేపు (15వ తేదీ) ఆదివారం నిర్వహించనున్న ఇఫ్తార్ విందుకు ముస్లిం మత పెద్దలు మరియు మైనార్టీ సోదరులను మంత్రి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## తిమ్మాపురంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు





**మహానంది మార్చి 14 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి జనసేన పార్టీ నాయకుడు కొండమాల చక్రపాణి ఆధ్వర్యంలో గ్రామంలోని పీర్లచావిడి దగ్గర జనసేన పార్టీ పతాకాన్ని జన సైనికులు ఆవిష్కరించారు.అనంతరం కూటమి నేతలతో కలిసి కేకే కట్ చేసి సంబరాలు నిర్వహించారు.పిల్లలకు, పెద్దలకు స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేద ప్రజలకు సేవ చేసేందుకు పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని పోయి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.పార్టీ నాయకుల అండదండలతో మండలంలో పార్టీని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.అనంతరం కార్యకర్తలు ఒకరికొకరు కేకులను తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,జనసేన నాయకులు పిన్నా కృష్ణమూర్తి,పగడాల విజయుడు,జంగం మహేష్, బోడెద్దుల రమేష్,దుర్గా ప్రసాదు,జన సైనికులు,కూటమి నేతలు,తదితరులు పాల్గొన్నారు. మరియు మండలంలోని పలు గ్రామాల్లో జనసేన నాయకులు,జనసైనికులు 13వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## పొలంలో పైపులు పగలగొట్టి వ్యక్తిపై దాడి.

### ఏడుగురిపై కేసు - ఎస్సై రమేష్ బాబు.



**బేతంచెర్ల మార్చి 14 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలము ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన ఈడిగ పెద్ద మద్దిలేటి పొలంలోని పైపులను పగలగొట్టి ఆయనపై దాడి చేశారని బేతంచెర్ల ఎస్సై రమేష్ బాబు తెలిపారు. అదే గ్రామానికి చెందిన దండు మహమ్మద్, దండు మక్బుల్ మరో ఐదుగురు కలిసి పైపులను పగల గొట్టారని భాదితుడి ఫిర్యాదు మేరకు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ. తెలిపారు.

## పోరుమామిళ్లలో వివేకానంద చైతన్య సమితి నూతన కమిటీ ఎన్నిక



**పోరుమామిళ్ల, మార్చి 14 (నంది పత్రిక ):** పోరుమామిళ్ల పట్టణంలోని వివేకానంద భవన్‌లో జరిగిన సమావేశంలో వివేకానంద చైతన్య సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షునిగా బీరం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన శ్రీనివాసులు, ఉపాధ్యక్షునిగా చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, సహా కార్యదర్శిగా కుర్ర చెన్న కృష్ణయ్య, ఆర్థిక కార్యదర్శిగా దుద్యాల అచ్యుత రామారావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా మానం రమణమూర్తి, నూనె శ్రీనివాసులు, బెల్లంకొండ ఫణిరావు శర్మ, బొండిగల శ్రీనివాసులు, గంగనపల్లి కొండయ్య, బుర్ర వెంకటరామయ్య, చాటకొండు నాగరాజు, అడపా మధుసూదన్ రావు, పోకల సుబ్బారెడ్డి, ఉండేలా శ్రీనివాసులు రెడ్డి, కొండా కృష్ణ సుమంత్ రెడ్డి, సోమేశుల రాము, కావేటి ఉదయభాస్కర్, పొన్నెబోయిన నరేష్, కుందారపు గురుమూర్తి, కందుకూరి చెన్నయ్యలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు రామకృష్ణారెడ్డి, మానం రమణమూర్తి, పోకల సుబ్బారెడ్డి, తిరుపతయ్య, రాంభూపాల్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఘనంగా అభినందనలు తెలియజేసి సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బీరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ “మానవ సేవే మాధవ సేవ” అనే స్వామి వివేకానంద సూక్తిని ఆచరణలో పెట్టుతూ సమితి ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థులు మరియు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి వివేకానంద గ్రంథాలయ నిర్వహణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా వివేకానంద చైతన్య సమితి ద్వారా స్వామి వివేకానంద సూక్తులు, భావజాలాన్ని సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయడంలో సమితి కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**కోయిలకుంట్ల మార్చి 14నందిపత్రిక** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోవెలకుంట్లలోని మార్కెట్ యార్డ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.బనగానపల్లి జనసేన పిఓసి సభ్యులు పత్తి సురేష్ బాబు, నాయకులు దోడియం గుర్రప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెన్న కృష్ణుడు, భోధనం ఓబులేసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు 12 సంవత్సరాలు ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని కొనియాడారు. అదేవిధంగా భవిష్యత్తు జనసేన పార్టీదేనని అన్నారు. జనసేన నాయకులు నాగప్రసాద్, ప్రసాద్ మరియు జన సైనికులు నాగేశ్వరరావు, రమేష్, మహేష్, లింగమయ్య,దిలీప్,అల్ల బకాష్,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వార్డు కౌన్సిలర్ సుజాత హరి నాయక్.



**కేసముద్రం, మార్చి 14(నంది పత్రిక):**మున్సిపల్ పరిధి లోని లక్ష్మి నగర్ కి చెందిన దూదిమెట్ల నిర్మల మల్లికార్జున్ దంపతుల కూతురు చి.రూష్మిత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలు శనివారం లక్ష్మీసాయి గార్డెన్స్ లో నిర్వహించగా కేసముద్రం మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ హాజరై చిన్నారిని నిండు నూరేళ్లు సుఖ శాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్



**కేసముద్రం, మార్చి 14(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపాలిటీ 13వ వార్డుకి చెందిన దూదిమెట్ల నిర్మల-మల్లికార్జున్ ల కుమార్తె రష్మిత నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ వేడుకల్లో కేసముద్రం మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత-వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బండి సుజాత, అల్లం పద్మ, కాత్రేవుల సంధ్య, నగరబోయిన సునీత, తండా మహేశ్వరి, శ్రీదేవి, అల్లం గణేష్, తోట అఖిల్, కాత్రేవుల హరికృష్ణ, కార్తీక్ యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధం ఆపి శాంతిని నెలకొల్పాలి




**కొత్తపల్లి - నంది పత్రిక :** ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు తెలిపారు. శనివారం మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో శాంతి ర్యాలీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏసన్న దేవకుమార్ రైతు సంఘం నాయకులు దాసు జాన్ ఆధ్వర్యంలో వీధులలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపి శాంతిని నెలకొల్పాలి అన్నారు. యుద్ధంలో అమాయక ప్రజలు బలి అవుతున్నారు అని తెలిపారు. యుద్ధాల వల్ల సామాన్య ప్రజలపై అనేక ఆర్థిక భారాలు పడుతున్నాయి అన్నారు. వెంటనే యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని తెలిపారు. అనంతరం యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించి వీధుల వెంట టార్చిలతో శాంతి ర్యాలీ నిర్వహించారు.

## బి కోడూరులో జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు





**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 14 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో శనివారం రాత్రి జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకుడు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బొంగు కుమార్ సుబ్బయ్య, సిద్ధూ, భాషా,దస్తగిరి, సురేంద్ర, వేణుగోపాలచారి తదితరులు పాల్గొని జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కేకును తెప్పించి కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజల కు సేవ చేసేందుకు పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించడం జరిగిందని, గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని పోయి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ నాయకుల అండదండలతో మండలంలో పార్టీని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కూటమి నాయకుల అండదండలతో జనసేన పార్టీని ముందుకు నడిపిస్తామని మల్లేష్ యాదవ్ వివరించారు. అనంతరం కార్యకర్తలు ఒకరికొకరు కేకులను తినిపించుకున్నారు.

# విద్యార్థులు నేర్చుకున్న టెక్నాలజీ మీ భవిష్యత్తు దిక్సూచి లాంటిది.






## విద్యార్థుల ఆలోచన ధోరణి మారిపోయింది.

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 14 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో ఐ బి ఎం నైపుణ్యాల శిక్షణా తరగతులు విద్యార్థులు నేర్చుకున్న టెక్నాలజీ వారి భవిష్యత్తుకు దిక్సూచి లాంటిదని,విద్యార్థుల ఆలోచన ధోరణి మారిపోయింది అని శ్రీ రామకృష్ణా విద్యా సంస్థల చైర్మెన్ జి రామకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ముగిసిన ఐబీఎం మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమం విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి .రామకృష్ణారెడ్డి ,కే.బీ.వి. సుబ్బయ్య కే .సంపత్ సర్ ఏం. ఇంతియాజ్ అహ్మద్ కె.దశరథ్ ,ఎం. భరత్ కుమార్ , టి.పవన్ , ఐ.అన్సారీ అధ్యాపకులు వెంకట్రావు గారు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ముందుగా కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్. లివీ. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రియమైన విద్యార్థినీ విద్యార్థులు ఈ మూడు రోజుల ఐ బి ఎం స్కిల్స్ బిల్డ్ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా మిమ్మల్ని ఉద్దేశించి మాట్లాడటం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ మూడు రోజుల పాటు మీరు నేర్చుకున్న ఐబీఎం నైపుణ్యాలు మిమ్మల్ని సాధారణ విద్యార్థుల నుండి పారిశ్రామిక అవసరాలకు తగ్గ అభ్యర్థులుగా మారుస్తాయి. ఐబీఎం వంటి అంతర్జాతీయ సంస్థలు అందించే ఈ జ్ఞానం మీకు గ్లోబల్ మార్కెట్‌లో ఒక గుర్తింపును ఇస్తుంది. ఈ సదస్సును ఏర్పాటు చేయడానికి వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం కూడా అదేనంద్యాల లాంటి ప్రాంతంలో ఉన్న మా విద్యార్థులు ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కోవాలన్నదే మా ఆకాంక్ష. ఇంతటి గొప్ప అవకాశాన్ని మన విద్యార్థులకు కల్పించిన మన కళాశాల యాజమాన్యానికి, ముఖ్యంగా మన చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నతమైన కంపెనీల్లో స్థిరపడి మన కళాశాలకు మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

**ట్రైనింగ్ ఆఫీసర్ . దశరథ్ మాట్లాడుతూ**ఈ మూడు రోజుల కార్యక్రమం ముగింపు కాదు, ఇది మీ అన్వేషణకు ఆరంభం మాత్రమే. నేర్చుకోవాలనే తపన మీలో ఉంటే, ప్రతిరోజూ ఒక కొత్త పాఠం నేర్చుకోవచ్చు. భవిష్యత్తులో మీరు కొత్త ఆవిష్కరణలు చేయాలి. ఆ ప్రయాణంలో అపజయాలు ఎదురైనా భయపడకండి, ఎందుకంటే ఆ అనుభవాలే మీకు గొప్ప పాఠాలను నేర్పుతాయి. ప్రయోగాలు చేసే ధైర్యం ఉన్నవారే రేపటి నాయకులు అవుతారు అని తెలిపారు. మరొక లిట్రైనింగ్ ఆఫీసర్ ఐ. అన్సారీ మాట్లాడుతూ ఈ రోజు మీరు అందుకుంటున్న ఈ ఐబీఎం సర్టిఫికేట్ కేవలం ఒక కాగితం ముక్క కాదు. ఇది మీ అంకితభావానికి నిదర్శనం. ఒక ఇంటర్వ్యూకి వెళ్ళినప్పుడు వందల మంది అభ్యర్థుల మధ్య మీరు ప్రత్యేకంగా కనిపించాలంటే, ఇలాంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణలు మీకు తోడ్పడతాయి. మీ మేధస్సును పదును పెట్టడమే ఈ సదస్సు యొక్క ప్రాథమిక ఉద్దేశం. దీని ద్వారా పొందిన జ్ఞానాన్ని మీ వృత్తి జీవితంలో పెట్టుబడిగా మార్చుకోండి అని తెలిపారు.

**ఎం. భరత్ కుమార్ మాట్లాడుతూ (శిక్షకులు)** “మేము మీకు మార్గాన్ని చూపించాము, కానీ ఆ మార్గంలో నడవాల్సింది మీరే. సమాజంలో ఆటోమేషన్ పెరుగుతున్న కొద్దీ సంప్రదాయ ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి, అదే సమయంలో నైపుణ్యం కలిగిన వారికి వేల సంఖ్యలో కొత్త అవకాశాలు పుట్టుకొస్తున్నాయి. బయటి ప్రపంచం చాలా వేగంగా ఉంది, మీరు గది దాటి బయటకు వచ్చినప్పుడు ఆ వేగాన్ని అందుకోవాలి. మీ ఆలోచనా విధానమే మీ గమ్యాన్ని నిర్ణయిస్తుంది. నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవాటు చేసుకోండి అన్నారు.

**కే.బి.వి. సుబ్బయ్య కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ**

“ప్రస్తుతం మనం నాలుగవ పారిశ్రామిక విప్లవంలో ఉన్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది ఒక సాధనం మాత్రమే కాదు, అది ఒక అనివార్యమైన శక్తి. భవిష్యత్తులో ఏ రంగంలోనైనా ఉద్యోగం సాధించాలంటే కృత్రిమ మేధస్సుపై కనీస అవగాహన ఉండటం తప్పనిసరి. ఈ ఐబీఎం శిక్షణ మీకు ఆ పునాదిని వేసింది. టెక్నాలజీని చూసి భయపడకండి, దాన్ని మిత్రునిగా మార్చుకుని మీ వృత్తిని మెరుగుపరుచుకోండి. ఈ శిక్షణ మీ కెరీర్‌కు ఒక కొత్త దిశను చూపుతుందని నేను ఆశిస్తున్నాను అని తెలిపారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ + రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఐబీఎం మరియు మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ ముగింపు వేడుకకు విచ్చేసిన అతిథులకు, అధ్యాపక బృందానికి మరియు నా ప్రియమైన విద్యార్థులకు వందనాలు. గత మూడు రోజులుగా మన కళాశాల ఆవరణలో ఒక వైజ్ఞానిక యజ్ఞంలా సాగిన ఈ శిక్షణా కార్యక్రమం ఇంత విజయవంతంగా ముగియడం చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. ముందుగా, మన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను అందించడానికి విచ్చేసిన ఐబీఎం నిర్వాహకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. విద్యార్థులారా, మారుతున్న కాలంతో పాటు మనం కూడా మారాలి. ఒకప్పుడు డిగ్రీ పూర్తయితే ఉద్యోగం గ్యారెంటీ అనే పరిస్థితి ఉండేది. కానీ నేడు ప్రపంచం మారిపోయింది. ఇప్పుడు కంపెనీలు ‘మీకు ఎన్ని మార్కులు వచ్చాయి?‘ అని అడగడం లేదు, ‘మా కంపెనీ సమస్యలను పరిష్కరించే ఏ నైపుణ్యం మీ దగ్గర ఉంది?‘ అని అడుగుతున్నాయి. ఈ ప్రోగ్రామ్ మీకు ఆ సమస్యలను పరిష్కరించే ఆయుధాలను అందించింది. ప్రపంచంలో అత్యంత విలువైన వనరు ‘సమయం‘. ఈ మూడు రోజులు మీరు మీ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే కొన్నిటిని వదులుకోవాలి. స్నేహితులతో కాలక్షేపం, అనవసరమైన వినోదాలను మీరు ఈ మూడు రోజులు త్యాగం చేశారు కాబట్టే, ఈ రోజు ఒక గొప్ప జ్ఞానాన్ని సంపాదించుకోగలిగారు. మీరు చేసే ఈ త్యాగమే మీ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది.మన శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎప్పుడూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉంటుంది. మీకు ఏ రకమైన సాంకేతికత కావాలన్నా, ఏ విధమైన సదస్సులు నిర్వహించాలన్నా నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాను. భవిష్యత్తులో ఐటి రంగంలో వచ్చే మార్పులను తట్టుకోవడానికి మీకు మరిన్ని స్కిల్ డెవలప్‌మెంట్ క్లాసెస్ నిర్వహిస్తాం. తెలివితేటలు ఎవరికీ పుట్టుకతోనే రావు, అవి సాధనతో వస్తాయి. ఈ సర్టిఫికేట్‌ను మీ ఫైల్‌లో దాచుకోకండి, ఇందులో నేర్చుకున్న అంశాలను మీ నిత్య జీవితంలో, మీ ప్రాజెక్ట్‌లలో ఉపయోగించండి. అప్పుడే ఈ కార్యక్రమానికి పూర్తి సార్థకత లభిస్తుంది. మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని విద్యార్థులను ఉత్సాహ పరిచారు.

**సంపత్ కుమార్ మాట్లాడుతూ**

వేదికపై ఉన్న పెద్దలకు మరియు నా ప్రియమైన విద్యార్థులకు నమస్కారం. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ ఐబీఎం స్కిల్స్ బిల్డ్ శిక్షణ కార్యక్రమం ఒక అద్భుతమైన ముగింపు దశకు చేరుకుంది. ముందుగా మన కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు. ఎందుకంటే, విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా, అంతర్జాతీయ స్థాయి సంస్థలతో అనుసంధానం చేస్తూ ఇలాంటి నైపుణ్య శిక్షణలు అందించాలనే ఆయన విజన్ నిజంగా అభినందనీయం. నేడు ‘కృత్రిమ మేధస్సు‘ ద్వారా అది సుసాధ్యం అవుతోంది. ఈ మార్పును చూసి మనం భయపడకూడదు, దానికి తగినట్లుగా మనం మారాలి. ఈ మూడు రోజులు మీరు నేర్చుకున్న టెక్నాలజీ అనేది మీకు ఒక దిక్సూచి వంటిది. మముందుగా ఈ ప్లాట్‌ఫారమ్‌ను కల్పించిన మన కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి అడుగుడుగునా ప్రోత్సహించిన ప్రిన్సిపల్ కె.బి.వి. సుబ్బయ్య డైరెక్టర్ డా.+. హేమంత్ రెడ్డి నా హృదయపూర్వక ధన్యవాదాలు. తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి, విద్యార్థులకు ఎంతో ఓపికగా నైపుణ్యాలను నేర్పించిన ఐబీఎం మ్యాజిక్ బస్ శిక్షకులు ఎం. భరత్ కుమార్ ఐ. అన్సారీ ఇతర ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు. మీ బోధన మా విద్యార్థుల ఆలోచనా ధోరణిని మార్చింది. ఈ వేడుకకు విచ్చేసి తమ స్ఫూర్తిదాయక ప్రసంగాలతో విద్యార్థులను ఉత్తేజపరిచిన కె. సంపత్ కుమార్ , కె. దశరథ్ ఇతర ప్రముఖులందరికీ ధన్యవాదాలు. ఈ మూడు రోజులు కార్యక్రమం ఎటువంటి ఆటంకం లేకుండా జరగడానికి సహకరించిన టెక్నికల్ టీమ్ ప్రొ టీం సిబ్బందికి, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు. చివరగా, ఎంతో క్రమశిక్షణతో ఈ శిక్షణలో పాల్గొని, దీనిని విజయవంతం చేసిన నా ప్రియమైన విద్యార్థులందరికీ అభినందనలు. మీరు పొందిన ఈ జ్ఞానం మీ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అని తెలిపారు. ఈ సదస్సుకు హాజరైనటువంటి ముఖ్య అతిథులకు కళాశాల యజమాన్యం వారు ఎంతో ఘనంగా సన్మానించారు. చివరగా జాతీయ గేయా ఆలాపన తో ఈ కార్యక్రమాన్ని ముగించారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన ఆలయ అధికారులు



**బనగానపల్లె మార్చి 14నందిపత్రిక** జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలకు స్థానికులు, రాష్ట్ర మంత్రి అయిన బి.సి. జనార్దన్ రెడ్డి దంపతులకు మరియు బి.సి. రాజా రెడ్డి కి శనివారం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. శ్రీనివాస రెడ్డి , ఆలయ డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి మరియు ఆలయ ఛైర్మన్ పి.వి.నాగార్జున రెడ్డి మంత్రి స్వగృహానికి చేరుకొని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. బనగానపల్లె మండలం నందవరం లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు ఉగాది పండుగ పురస్కరించుకొని ఈనెల 19 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు అమ్మవారి రాయబారది, జ్యోతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అమ్మవారి జ్యోతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉగాది ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆలయంలో చలువ పందిళ్ళు, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనం త్వరగా అయ్యేలా చూడాలని సూచించారు. భక్తులు ఉగాది బ్రహ్మోత్సవాలలో అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారి ఆశీర్వచనాలు పొందగలరని మంత్రి భక్తులను కోరారు.

## బీసీలకు కూడా త్వరలో రక్షణ చట్టం తీసుకొస్తున్న కూటమి ప్రభుత్వం

### ఏపీలో త్వరలో బీసీ రక్షణ చట్టం - మంత్రి సవిత



**విజయవాడ బ్యూరో చీఫ్ మార్చి 14 నంది పత్రిక** ఏపీలో త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకురాబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే ముసాయిదా సిద్ధం చేసినట్లు చెప్పారు. కులం, వృత్తి పేరుతో దూషిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీసీ రక్షణచట్టం విధివిధానాల రూపకల్పనపై విజయవాడ తాడిగడప బీసీ డైరెక్టర్ కార్యాలయంలో మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర చర్చించారు. చట్టం డ్రాఫ్టుపై బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలుతీసుకోవాలని నిర్ణయించారు.అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ బీసీల మానప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టం తీసుకురాబోతున్నట్లు చెప్పారు. “కోర్టుల్లోనూ వీగిపోకుండా న్యాయనిపుణులతో చర్చించాం. దేశంలోనే తొలిసారిగా ఏపీలో చట్టం అమలు చేయబోతున్నాం. భేటీ వివరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించాం. బీసీలను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపాలన్నదే మా లక్ష్యం“ అని మంత్రి సవిత తెలిపారు.

## కామ్రేడ్ చలమన్న కామ్రేడ్ కృష్ణన్న 30 వ వర్ధంతి సభ జయప్రదం చేయండి




**ములుగు జిల్లా బ్యూరో మార్చి 14) నంది పత్రిక )** భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం రాజ్య హింసలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి సాయుధ పోరాటోద్యమంలో అసువులు బాసిన సిపిఐఎం ఏల్ గోదావరి లోయ ప్రతిఘటన పార్టీ వ్యవస్థాపక ఉద్యమ నాయకులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి మరియు ప్రతిఘటన పార్టీ నాయకులు కామ్రేడ్స్ సామ అంతిరెడ్డి పూలక్కల నాయకత్వంలో సాయుధ పోరాటం చేసి వారి ఆశయ సాధనాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో సిపిఐంఎల్ ప్రజా ప్రతిఘటన పార్టీని ఏర్పాటు చేసినటువంటి వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ చలమన్న కామ్రేడ్ కృష్ణన్నలు రాజ్యహింస లో భాగంగా పోలీసుల జరిపిన ఎన్కౌంటర్ లో ప్రాణాలు విడిచి నేటికీ 30 సంవత్సరాలు కావస్తున్నందున వారి త్యాగాలను గత తాలూకా జ్ఞాపకాలను స్మరించుకోవడం కోసం వారి యొక్క 30వ వర్ధంతి సభను ములుగు జిల్లా కేంద్రంలో జరుపబడును ఈ సభకు విప్లవ పార్టీల సానుభూతిపరులు పౌర హక్కుల నాయకులు విప్లవ పార్టీల అమరవీరుల కుటుంబ సభ్యులు విద్యార్థి మేధావులు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయగలరని కోరుతున్నాను

## బ్రహ్మోత్సవాలలో నాల్గవ శనివారం ప్రత్యేక పూజలు.



**కేసముద్రం, మార్చి 14(నంది పత్రిక):**కేసముద్రం మండలంలోని తాళ్ల పూసపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవ శనివారం ధ్వజారోహణ కార్యక్రమం ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు, గంప శ్రావణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామీ వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు శనివారాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారాన్నారు. గతంలో ఇక్కడ స్వామీ వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారని అన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, పాలకులు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు.

# ములుగు జిల్లా ‘నిర్భయ నిధి’ పథకంలో ఎంపిక

### మహిళల, బాలికల భద్రతకు కొత్త దిశ

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 14 ( నంది పత్రిక )** కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం చేపట్టిన “సమ్మిళిత నగరాలు” (ఇంక్లూసివే సిటీస్ ఫర్ ఉమెన్స్ అండ్ గర్ల్స్ ) కార్యక్రమంలో తెలంగాణలోని ములుగు జిల్లా ఎంపిక చేయబడింది. ఈ నిర్ణయం పట్ల తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. శనివారం, ఢిల్లీలోని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని సమావేశించి, ములుగు జిల్లాను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**ముఖ్యాంశాలు:** ఈ పథకం ద్వారా ములుగు జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, గౌరవం, రాకపోకల సౌకర్యం మెరుగుపరచడానికి జెండర్-రెస్పాన్సివ్ మౌలిక సదుపాయాలు, నిఘా వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్ట్ విజయవంతం కావాలంటే, అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (ఞ=) రూపొందించడంలో జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేస్తూ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళా సాధికారత, భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న చొరవకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల రక్షణను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కేంద్రం అమలు చేస్తున్న ‘పాలనా’ (పల్నాస్కీం మిషన్ శక్తి) పథకం కింద పనిచేస్తున్న క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల వేతనాలను పెంచాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం క్రెచ్ వర్కర్లకు నెలకు రూ. 5,500, హెల్పర్లకు రూ. 3,000 మాత్రమే ఇవ్వబడుతుండటాన్ని, ఇది వారి బాధ్యతలకు తగినంత కాదని కేంద్రానికి తెలిపారు. ఒక్క క్రెచ్‌లో సుమారు 25 మంది పిల్లల సంరక్షణ బాధ్యతను నిర్వహించడం చాలా కష్టం కాబట్టి, వేతనాలను ప్రస్తుత జీవన ప్రమాణాలకు అనుగుణంగా పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా సాధికారత, శిశు సంక్షేమం కోసం పనిచేస్తున్న సిబ్బంది ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వ దృష్టి అవసరమని, కేంద్రం సానుకూలంగా స్పందించాలని మంత్రి సీతక్క అభ్యర్థించారు.




# ఇంద్రేశంలో దారుణం

### నిర్మాణ భవనం వద్ద వాచ్‌మెన్ దంపతుల హత్య

నగర శివారు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవన వాచ్‌మెన్ దంపతులను కొందరు దుండగులు దారుణంగా హత్య చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గురుడు మండలం దొంగచింత తండాకు చెందిన దంపతులు సోమ్లా దశరథ్ (50), మాన్యమ్మ (45) కొంతకాలం కింద జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనానికి వాచ్‌మెన్‌గా పనిలో చేరారు. అక్కడే నిర్మాణంలో ఉన్న భవనం దగ్గరే ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం పనికి వచ్చిన భవన నిర్మాణ సిబ్బంది.. వాచ్‌మెన్ దంపతులను దారుణంగా హత్య చేసినట్లుగా గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు.. ఘటనాస్థలిని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో దర్యాప్తు చేపట్టారు.

### 17న రవాణాశాఖ మొబిలిటీ సమ్మిట్

రవాణా రంగం అభివృద్ధి, విద్యుత్ వాహనాలు తదితర అంశాలపై చర్చించేందుకు హైదరాబాద్ కేంద్రంగా నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించి రవాణా శాఖ కమిషనర్, ఇతర కీలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

# ఉగాది బ్రహ్మోత్సవాలకు బందోబస్తు నిమిత్తం వచ్చిన అధికారులకు మరియు సిబ్బందికి మార్గనిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ





**గుడి లోపలికి ప్రవేశించే ప్రతి మార్గంలో డిఎఫ్ఎండి లను ఏర్పాటు చేయాలి.... ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోపలికి అనుమతించండి...**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

**నంద్యాల క్రైం, మార్చి14(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా బందోబస్తు నిమిత్తం వివిధ జిల్లాల సుమారు 300 మంది సాయుధ బలగాలను అనగా ఏపీ ఎస్పీ, ఏఆర్ , స్పెషల్ పార్టీ లను శ్రీశైలం పోలీస్ స్టేషన్ నందు సమావేశ పరిచి బందోబస్తులో నిర్వహించవలసిన విధుల గురించి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముందుగా సిబ్బందితో మాట్లాడుతూ మీకు ఏర్పాట్లు చేసిన వసతిలో గాని భోజన సదుపాయాలలో కానీ మరే ఇతర కారణాలలోనైన అసౌకర్యం కలిగిన వాట్సాప్ గ్రూప్ లో నేరుగా తెలియజేయవచ్చు. బందోబస్తుకు వచ్చిన సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలి. గుడి లోపలికి ప్రవేశించు మార్గాలలో తప్పనిసరిగా డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ ను ఉపయోగించాలి. సాధారణ భక్తులనుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరిని తనిఖీ (ఫ్రిస్కింగ్) చేసి లోపలికి అనుమతించాలి. శ్రీశైలం పరిసర ప్రాంతాలలో రోడ్డు ఓపెనింగ్ పార్టీ లు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలి. స్పెషల్ పార్టీ బృందాలు శ్రీశైలం పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలి. మీకు రిలీవ్ వచ్చేవరకు అప్పగించిన డ్యూటీ ప్రదేశాన్ని వదిలి వెళ్లరాదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి. ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ మార్గనిర్దేశం చేయడం జరిగింది.

# మహిళలు మార్పుకు నాయకులు కావాలి:

## “బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు” మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 14(నంది పత్రిక )** గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు, ఉద్యోగ సృష్టికర్తలు కావాలి. “బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు” సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, కాలక్రమంలో అదే కోర్టులో న్యాయవాదిగా వాదనలు వినిపించిన సందర్భం తన జీవితంలో కీలక మలుపుగా నిలిచిందని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన “షీ స్పార్క్ 2026 (షేస్పర్క్ 2026)” కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శనివారం నాడు పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆమె తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని చెప్పారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని “బుల్లెట్ నుంచి





బ్యాలెట్ వరకు” అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క తెలిపారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు.ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్ ) ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా (ఎస్ ఏచ్ జి ఎస్) ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నారని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన “ఇందిరా మహిళా శక్తి బజార్” ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించారని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని, సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు.కార్యక్రమం నిర్వహించిన యువర్ స్టోరీ సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

## అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మోహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరిలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది. మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు.

# షార్ప్ అకాడమీ(నంద్యాల) నిర్వహణలో చందమామ పురిటి మరియు చిన్న పిల్లల వైద్యశాల వారి ఆధ్వర్యంలో చిన్నపిల్లల కోసం ఉచిత వైద్య శిబిరం.





**సిరివెళ్ల (నంది పత్రిక)** శిరివెళ్ల మండలం - నంద్యాల (జిల్లా ) యర్రగుంట్ల గ్రామంలో చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని షార్ప్ అకాడమీ నిర్వహణలో చందమామ పిల్లల ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ శిశు వైద్య నిపుణులు డావ ఎ. తారకేశ్వర రెడ్డి (ఎంబీబీఎస్ ఐ.చీ.దీ. టూాాజుణఊ) చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలపై ఉచిత వైద్య పరీక్షలు మరియు ఉచిత మందుల సేవలు నిర్వహించి తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు అందించనున్నారు.ఈ శిబిరంలో పిల్లల సాధారణ ఆరోగ్య పరీక్షలు, ఎదుగుదల మరియు అభివృద్ధి పరిశీలన, పోషకాహార సూచనలు, జ్వరాలు, దగ్గు, శ్వాసకోశ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు, అలర్జీలు, చర్మ సమస్యలు వంటి అనేక చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించబడతాయి.ఈ ఉచిత వైద్య శిబిరం 15-03-2026 (ఆదివారం) ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నంద్యాల (జిల్లా ) శిరివెళ్ల -మండలం యర్రగుంట్ల గ్రామంలోని ఉర్దూ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించబడుతుంది.స్థానిక తల్లిదండ్రులు, పరిసర ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ తమ పిల్లలను ఈ వైద్య శిబిరానికి తీసుకువచ్చి ఉచిత వైద్య సేవలను పొందాలని షార్ప్ అకాడమీ(నంద్యాల) ప్రతినిధులు కోరుతున్నారు.మరిన్ని వివరాలకు:7032005528, 9965666119, 08514-240154

# గిరిజనుడుపై ఎగులుబంటి దాడి

## -ప్రాణాపాయం నుంచి బయటపడ్డ గిరిజనుడు







**కొత్తపల్లి - నంది పత్రిక :** ఓ గిరిజన వృద్ధుడిపై ఎలుగుబంటి దాడి చేసిన ఘటన శనివారం సాయంత్రం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ పంచాయతీలోని మజారా గ్రామమైన చదరంపెంట గూడెం వాసి అయిన నిమ్మల పెద్ద అంకన్న అనే గిరిజన వృద్ధుడు సాయంత్రం సమయంలో స్నానం చేసి దుస్తువులు శుభ్రం చేసుకొనేందుకు గూడెంకు పక్కనే ఉన్న గొరిసెల కాల్వకు వెల్లాడు. అక్కడ స్నానం చేస్తున్న సమయంలో అటవీలోంచి ఓ ఎలుగుబండి అకస్మాత్తుగా దాడి చేసింది. ఈ దాడిలో అంకన్న కుడి, ఎడమ చేతులు తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. దీంతోపాటు కుడికాలుకు కూడా రక్తగాయాలు అయ్యాయి. ఎలాగో ఒకలా ఎలుగుబంటిపై పోరాడి అంకన్న ఎలుగుబంటీ భారీ నుంచి బయటపడి గూడెం చేరుకున్నాడు. అక్కడి కుటుంబ సభ్యులు అతన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అయితే బీదవాడైన అంకన్నకు అటవీశాఖ నుంచి ఆర్థిక సహాయం అందించాలని తోటి గిరిజనులు కోరుతున్నారు.

# మొజ్తబా ఆచూకీ చెబితే.. .10మిలియన్ డాలర్లు రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. ’రివార్డ్ ఫర్ జస్టిస్’ కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే ’రివార్డ్ ఫర్ జస్టిస్’. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

# ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం షాపింగ్ మాల్స్ మూతతో పర్యాటకం బంద్

దుబాయ్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల కలల నగరం. పెట్టుబడులకు, రక్షణకు, స్వేచ్ఛా జీవితానికి దుబాయ్ ప్రతీక. విమానయాన రంగానికి కీలక స్థానం. ఎప్పుడూ విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులతో కళకళలాడే నగరం. అలాంటి మహా నగరాన్ని ఇరాన్ యుద్ధం కళా విహీనంగా మార్చింది. పశ్చిమాసియాలో యుద్ధం దుబాయ్ నగరంపై తీవ్ర ప్రభావం చూపించింది .యుద్ధం నేపథ్యంలో దుబాయ్ నగరం బోసిపోయింది. చాలా ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, వాణిజ్య సంస్థలను మూసేశారు. రోడ్లపై జనసంచారం లేదు. నిత్యం పర్యాటకులతో కళకళలాడే బీచ్‌లు ఖాళీగా కనిపిస్తున్నాయి. బుర్జ్ అల్ అరబ్ సహా పలు ప్రముఖ హోటళ్లు క్షిపణి దాడులకు గురి కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. చాలా మంది దేశం విడిచి వెళ్లిపోయారు.విమాన సర్వీసులు భారీగా రద్దవ్వడంతో పర్యాటక రంగమూ కుదేలైంది. డిమాండ్ పెంచడానికి హోటళ్లు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నా స్పందన లేదు. సిటీ, స్టాండర్డ్ చార్టెర్డ్ తదితర అంతర్జాతీయ బ్యాంకులు తమ కార్యాలయాలను ఖాళీ చేశాయి. వీధుల్లో జనసంచారం కనిపించడం లేదు.

# అమెరికాలో వీసా మోసాలు 11మంది భారతీయుల అరెస్ట్

అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టయిన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు. వీరిని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలుస్తోంది. వీసా మోసానికి పాల్పడినట్టుగా నేరం రుజువైతే.. మూడేళ్ల జైలు శిక్ష, 2.50 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు రూ.2.10 కోట్లు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.

# కత్తిదించు ట్రంప్.. ఎత్తు శాంతి పతాక!

ఫిబ్రవరి 28న ప్రారంభమైన అమెరికాఇజ్రాయెల్ 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్‌లో అపార ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించింది. అయితే ఆ దేశం ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు, శత్రువుకు లొంగలేదు. యుద్ధ విషమ పరీక్షలో ఇరాన్ ఓడిపోలేదు. అయతొల్లా ఖమేనీతో సహా దేశ అగ్ర నాయకులు అందరూ యుద్ధం మొదటి రోజునే హతమయ్యారు. కొంత పెనుగులాటతోనే ఇరాన్ కొత్త అధినేతను ఎన్నుకున్నది.. సైనిక శ్రేణులకు కొత్త నాయకులను నియమించింది. కొత్త అధినేతను, సైనికాధికారులనూ తుదముట్టిస్తామని అమెరికా ఇజ్రాయెల్ ప్రకటించాయి. టెహ్రాన్, సనాందాజ్, ఇస్ఫహాన్ తదితర ప్రధాన నగరాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇంతవరకు దాదాపు 1300మంది ఇరానియన్లు హతమయ్యారు, పదివేల మంది గాయపడ్డారు. అమెరికన్ క్షిపణి ఒకటి ఒక పాఠశాలను భస్మీపటలం చేసింది. ఈ భయానక ఘటనలో 168 మంది బాలలు, 14 మంది ఉపాధ్యాయులు మాడి మసైపోయారు. ఆ చిన్నారులు చేసిన నేరమేమిటి? వారి గురువులు పాల్పడిన పాపమేమిటి? ఇరాన్‌లో సంభవించిన విధ్వంసాన్ని రేఖామాత్రంగా పేర్కొంటాను: క్షిపణి ప్రయోగ వేదికలు, సైనిక దళాల స్థావరాలు, నౌకాదళ ఆస్తులు, వాయుతల రక్షణ కేంద్రాలు, ఉత్పత్తి సదుపాయాలు; గృహాలు, పాఠశాలలు, ఆస్పత్రులు; చమురు నిల్వ కేంద్రాలు (ఇవి ఇంకా భగభగ మండుతూనే ఉన్నాయి); నీటి సరఫరా కేంద్రాలు మొదలైన ప్రాథమిక పౌర సదుపాయాలు; ముప్పులో పడిన ప్రజారోగ్యం; కనీవినీ ఎరుగనిరీతిలో పర్యావరణ విధ్వంసం. ఇరాన్‌లో పాలనా వ్యవస్థ స్వభావాన్ని పక్కన పెట్టి ఇరానియన్ల యోగక్షేమాలపై మన దృష్టిని కేంద్రీకరిద్దాం. ఇంత భయంకర విధ్వంసానికి లోను చేసేందుకు వారు చేసిందేమిటి? ఇజ్రాయెల్ ప్రోత్సాహంతో యుద్ధానికి దిగిన అమెరికా.. ఇరాన్‌పై చేసిన ఆరోపణల్లో నిజమెంత? ఇరాన్ పెద్ద ఎత్తున శుద్ధిచేసిన యురేనియంను నిల్వచేసుకుందని, అణ్వస్త్రాల అభివృద్ధిని దాదాపుగా పూర్తి చేసిందని అమెరికా ఆక్రోశించింది. ఖతార్ మధ్యవర్తిత్వంలో ఇరాన్‌తో చర్చలకు అమెరికా పూనుకున్నది. అయినా యుద్ధం ప్రారంభమయ్యే సూచనలను పసిగట్టిన ఒమన్ విదేశాంగమంత్రి వాషింగ్టన్‌కు వాయువేగాన వెళ్లి 'శుద్ధి చేసిన యురేనియంను నిల్వ చేసుకోకుండా ఉండేందుకు' ఇరాన్ అంగీకరించిందని, అలాగే ఎట్టి పరిస్థితులలోనూ 'అణ్వస్త్రాల తయారీకి పూనుకోబోమని' కూడా ఇరాన్ హామీ ఇచ్చిందని సవివరంగా నివేదించారు. అయినా ఒమన్ మాటను ట్రంప్ ఖాతరు చేయలేదు. ఇరాన్ హామీలను తోసిపుచ్చారు.. ఖతార్ మధ్యవర్తిత్వంలో జరుగుతున్న చర్చలను నిలిపివేసి, ఇరాన్‌పై యుద్ధదాడులకు ఆదేశించారు. ఇజ్రాయెల్ విస్తరణవాదానికి ఇరాన్ ఒక పెద్ద అవరోధం కావచ్చు కానీ, అమెరికాకు ఇరాన్ ఏ విధంగానూ ముప్పు కాదు. 2025 జూన్‌లో ఇరాన్‌కు వ్యతిరేకంగా 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరిట అమెరికా న్యాయ విరుద్ధమైన దాడులు నిర్వహించింది. ఆ దాడుల అనంతరం 'ఇరాన్‌లో యురేనియం శుద్ధి సదుపాయాలను పూర్తిగా నిర్మూలించినట్టు' అమెరికా ప్రకటించింది. మరి మిడ్‌నైట్ హ్యామర్‌లో ఆ విధంగా నష్టపోయిన తరువాత కూడా ఇరాన్ ఎలా అణ్వస్త్రాలను అభివృద్ధి చేసుకున్నది? అవి ఎక్కడ ఉన్నాయి? వాటి విషయమై ఐక్యరాజ్యసమితికి ఒక నివేదిక సమర్పించాలని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు అమెరికా విజ్ఞప్తి చేసిందా? అలా విజ్ఞప్తి చేయడం అమెరికా నైతిక బాధ్యత కాదా? అయినా.. ఏ దేశం అణ్వస్త్రాలను కలిగి ఉండాలి, ఏ దేశం ఆ మారణాయుధాలను కలిగి ఉండకూడదని నిర్ణయించే, నిర్దేశించే అధికారం అమెరికాకు ఎక్కడుంది? భారత్, పాకిస్థాన్, ఉత్తర కొరియాలలో కూడా జోక్యం చేసుకుని ఆయా దేశాల అణ్వస్త్రాల తయారీ సామర్థ్యాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు కూడా అమెరికా నిర్ణయం తీసుకుంటుందా? పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు శత్రువులు ఉన్నారు. పాలస్తీనియన్ల భూ భాగాలలో 1948లో ఇజ్రాయెల్‌ను ఏర్పాటు చేసినప్పుడే ఆ శత్రుత్వం ప్రజ్వరిల్లింది. అయినప్పటికీ కాలక్రమంలో ఇస్లామిక్ దేశాలతో సహా సమస్త ప్రపంచమూ ఇజ్రాయెల్ ఉనికిని గుర్తించింది. పాలస్తీనా విభజన ప్రణాళిక (1947)కు వ్యతిరేకంగా భారత్ ఓటు వేసినప్పటికీ 1950 సెప్టెంబర్‌లో ఇజ్రాయెల్‌ను అధికారికంగా గుర్తించింది. 1992లో ఆ దేశంతో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను నెలకొల్పుకున్నది. వాణిజ్యం, సైనిక సహకారం, గూఢచర్య సమాచారం పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడం తదితర విషయాలలో ఉభయ దేశాల మధ్య సంబంధాలు సుస్థిరంగా వర్ధిల్లుతున్నాయి. పశ్చిమాసియా వివాదాలు, సంఘర్షణల్లో భారత్ ఇప్పటివరకు సంయమన వైఖరితో వ్యవహరిస్తూ వస్తోంది. అయితే ఇటీవల భారత్ ఇజ్రాయెల్ పక్షపాతిగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది మార్చి 12న ఇరాన్‌ను మాత్రమే ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రతిపాదించిన తీర్మానానికి భారత్ మద్దతునిచ్చింది. షియా దేశాల కూటమికి, ప్రభవిస్తోన్న సున్నీ దేశాల కూటమికి వ్యతిరేకంగా భారత్, గ్రీస్, సైప్రస్, అరబ్, ఆఫ్రికన్, మధ్యధర సముద్ర తీరస్థ దేశాలు ఒక కూటమిగా ఏర్పడాలని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి ప్రతిపాదించినప్పుడు దానిపై భారత్ మాటమాత్రంగానైనా నిరసన తెలుపలేదు! ఇరాన్‌పై యుద్ధానికి పోవడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు ఏమిటి? తొలుత 'ఇరాన్‌ను అణ్వస్త్ర రహితం చేయడం' అని ప్రకటించారు. ఆ తరువాత 'ఇరాన్ సైనిక సామర్థ్యాల సంపూర్ణ నిర్మూలన' అని నిర్దేశించుకున్నారు. పిదప, పాలనా వ్యవస్థ మార్పుగా ప్రకటించారు. ఇప్పుడు ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని ట్రంప్ గర్జిస్తున్నారు. 'మీ ప్రభుత్వాన్ని కూలదోయండి, దేశ పాలనను మీ చేతుల్లోకి తీసుకోండి, మీకు ఇదొక అవకాశం' అని ట్రంప్ చేసిన విజ్ఞప్తిని ఇరానియన్లు ఏ మాత్రం పట్టించుకోనేలేదు. ట్రంప్ దుస్సాహసం ఫలితంగా చమురు ధరలు మిన్నంటాయి. బ్యారెల్ చమురు ధర 100 డాలర్లకు పైగా పెరిగింది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతోంది. అంతేనా? ట్రంప్ పాలన పట్ల అసంతృప్తి తీవ్రమవుతోంది. ఇరాన్ నియంత్రణలో ఉన్న హోర్మూజ్ జలసంధి ద్వారా ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు నిలిచిపోయాయి. మన దేశంలో ఎల్‌పీజీ సిలిండర్ల కొరత ఏర్పడింది. ధరలు పెరిగిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. యుద్ధ వ్యయాలు రోజుకు 200 కోట్ల డాలర్లు అని నిపుణులు అంచనా వేశారు. ఇరానియన్లు, ప్రపంచ ప్రజలు చెల్లిస్తున్న మూల్యం అగణితమైనది కాదూ? 'యుద్ధం క్రూరమైనది, నిరర్థకమైనది, మూర్ఖమైనది' అని జనరల్ ఐసెన్ హోవర్ (రెండో ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాల సేనలకు నేతృత్వం వహించిన సైనికాధికారి, 1950వ దశకంలో అమెరికా అధ్యక్షుడు) అన్నారు. ఆయన అనుభవపూర్వకంగా చెప్పిన సత్యమది. నాలుగు సంవత్సరాల క్రితం పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించింది. అంతిమ విజయం రష్యాకు ఇంకా యోజనాల దూరంలో ఉన్నది. ఒక పక్క గెలుపు అసాధ్యంగా ఉండగా మరో పక్క రష్యా రుణ భారం పెరిగిపోయింది. చమురు ఎగుమతుల ఆదాయం తగ్గిపోతోంది. ఒకనాడు హిట్లర్ సేనను మట్టి కరిపించిన రష్యా సైన్యం ఇప్పుడు కిరాయి సైనికులను ఉపయోగించుకుంటోంది! ఇరాన్‌పై నిష్కారణంగా ఎత్తిన కత్తిని దించివేసే యోచన అమెరికాకు ఉన్నట్టు కనిపించడం లేదు. పశ్చిమాసియాలో యుద్ధం పిచ్చికుక్కలా పరుగెడుతూనే ఉంటుంది, సందేహం లేదు. ఇరాన్‌కు వ్యతిరేకంగా చేస్తోన్న ఈ యుద్ధాన్ని నవ నవీన యంత్రాలతో పోరాడుతున్నందున అవి నిరాటంకంగా సరఫరా అవుతున్నంత వరకు అమెరికా ఈ యుద్ధాన్ని విరమించదు. విజయం అనే మృగతృష్ణకు చేరేదాకా కొనసాగిస్తుంది! యుద్ధాన్ని ప్రారంభించే దేశానికి ఆ యుద్ధాన్ని ఎప్పుడు, ఎక్కడ, ఎలా నిలిపివేయాలో కూడా బాగా తెలిసి ఉండాలి. అటువంటి అవగాహనతోనే యుద్ధానికి దిగాలి. యుద్ధం తాకిడి ప్రతి దేశానికి తప్పక ఉంటుంది. ప్రతి ఒక్కరూ దాని దుష్ప్రభావ పరిధిలోనే ఉంటారు. ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించినప్పుడు భారత్ ఆ దురాగతాన్ని ఖండించలేదు. సరికదా, 'ఇది యుద్ధాల యుగం కాదు' అని వ్యాఖ్యానించింది! వెనెజువెలా అధినేత నికోలస్ మదురోను అమెరికా కిడ్నాప్ చేసి తీసుకెళ్లినప్పుడు ఆ దుశ్చర్యను భారత్ ఖండించలేదు. రష్యాకు చేసినట్లుగా అమెరికాకు ఎటువంటి ధర్మోపదేశాలు చేయలేదు. పశ్చిమాసియాలో ప్రస్తుత నిర్హేతుక యుద్ధాన్ని ఖండిస్తూ మన దేశం బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అమెరికా/ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధంలో జాతిపరమైన, మతపరమైన వైషమ్యాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ ఒక సామ్రాజ్యవాద దేశంగా ప్రవర్తిస్తోంది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్ పైకి యుద్ధానికి వెళ్లడం ద్వారా అమెరికా తన సంస్థాపక సూత్రాలకు సమాధి కడుతోంది! జాతి పితామహుల ఆదర్శాలను అలక్ష్యం చేసే దేశం నైతికంగా వ్యవహరిస్తుందా? అయ్యో, మన భారత్ అయినా న్యాయ నిష్ఠ చూపడం లేదే?! బలవంతుడి మాటే వేదవాక్కు అని విశ్వసించేవారి ఎదుట వణుకుతూ, విధేయ వైఖరితో వ్యవహరించడమేమిటి? భారత్ స్వీయలక్ష్యాలే మననీ బలహీన స్థితికి తగ్గించివేశాయి!

# మర్యాదలు ఇచ్చిపుచ్చుకోండి

తన కంటే ముందే ప్రధాని నెహ్రూ సంతకం చేయటంతో, ఆ సంతకానికి పై వరుసలో ఖాళీ లేకపోవటం బాబూ రాజేంద్రప్రసాద్ గమనించారు. దీంతో, నెహ్రూ సంతకం పక్కన ఓ చిన్న బాణంలాంటి గుర్తు గీసి.. తన సంతకాన్ని పైన చేశారు. అలా చేయటం ద్వారా ప్రాధాన్య క్రమంలో ఎవరు ఏమిటన్నది కూడా చెప్పేశారు. నిశ్శబ్దంగా జరిగిపోయిన ఈ ఘట్టం వెలుగు చూడటానికి మూడు దశాబ్దాలకు పైనే పట్టింది. ఈ ఉదంతాన్ని రాజేంద్రప్రసాద్ వివాదంగా మార్చాలని అనుకోలేదు. ఆ తర్వాత నెహ్రూతో కలిసి గణతంత్ర వేడుకల్లోనూ పాల్గొన్నారు. అలా అని జరిగిన విషయాన్ని ఆయన మర్చిపోలేదు. భవిష్యత్తులో ఇలాంటివి జరగటానికి వీల్లేని ఏర్పాటు చేయాలనుకున్నారు. సంతకాల ఘట్టం ముగిసిన 48 గంటల్లోనే, అంటే, 1950 జనవరి 26 మధ్యాహ్నం హోం మంత్రిత్వ శాఖ తన మొదటి 'వారెంట్ ఆఫ్ ప్రెసిడెన్స్' గెజిట్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం, ప్రోటోకాల్‌లో మొదటి స్థానంలో రాష్ట్రపతి.. రెండో స్థానంలో ఉపరాష్ట్రపతి.. మూడో స్థానంలో ప్రధానమంత్రి ఉంటారు. ఒక్కముక్కలో చెప్పాలంటే, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల్ని అంచనా వేసి.. ఇలా మొగ్గలోనే తుంచేశారు. ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ రాసిన "ఇండియా ఆఫ్టర్ గాంధీ" పుస్తకంలో ఈ సంతకం ఉదంతాన్ని ప్రస్తావించటంతో అది అందరికీ మరింత విశదంగా తెలిసింది. ప్రధానిగా కార్యనిర్వాహక అధికారం తనకే ఉండాలని నెహ్రూ భావించేవారు. రాజేంద్రప్రసాద్ మాత్రం రాష్ట్రపతికి రాజ్యాంగబద్ధమైన విశేషాధికారాలు ఉండాలనేవారు. చిన్న చిన్న ప్రోటోకాల్ ఇబ్బందులు అప్పట్లో తలెత్తినా.. ఇద్దరూ మర్యాదస్థులు కావటంతో రచ్చలు రేగలేదు. మరో విధంగా చెప్పాలంటే నెహ్రూ చేసిన ఆ చిన్న పొరపాటు.. భారత ప్రభుత్వం అధికారిక గౌరవ క్రమాన్ని రూపొందించేందుకు కారణమైంది. ప్రోటోకాల్ ఉల్లంఘనలకు చెక్ పెట్టేలా రాజేంద్రప్రసాద్ తీసుకున్న నిర్ణయం భవిష్యత్తులో దేశ ప్రధానిరాష్ట్రపతి మధ్య ఉండే గీతను స్పష్టంగా గీసేందుకు ఉపకరించింది. ప్రోటోకాల్ కేవలం వ్యక్తులకు ఇచ్చే గౌరవం కాదు. అది ఈ దేశ అత్యున్నత పదవులకు ఇచ్చే రాజ్యాంగబద్ధమైన మర్యాద. కానీ, వ్యవస్థల్ని వ్యక్తుల కోణం నుంచి చూడటం వల్లనే ఇప్పుడు సమస్య వస్తోంది. ఇందుకు రాజకీయం తోడైతే.. మర్యాదలు అభాసుపాలవుతాయి. మనకు మనంగా రాసుకున్న రాతల్ని రాజకీయ ద్వేష భావంతో చెరిపేయటం సరికాదు. ఈ మధ్యన ఈ తరహా ఉదంతాలు ఎక్కువ అవుతున్నాయి. వాటికి రాజకీయ రంగు పులమటమూ పెరిగిపోయింది. తాము అత్యున్నత పదవికి ప్రాతినిధ్యం వహిస్తున్నామన్న విషయాన్ని పూర్తిగా మర్చిపోతున్నారు. తమ వ్యవహారశైలి భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా ఉండాలన్న స్పృహ పూర్తిగా లేకపోతోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పశ్చిమ బెంగాల్‌లో ఎదురైన చేదు అనుభవం మరోసారి మన వ్యవస్థలోని లోపాల్ని ఎత్తి చూపింది. అదే సమయంలో మన రాజ్యాంగ నిర్మాతలు ప్రోటోకాల్‌ను ఎందుకు చట్టబద్ధం చేయలేదన్న సందేహం కలుగుతుంది. భారత రాజ్యాంగం నైతికత, సంప్రదాయాల మీద ఎక్కువగా ఆధారపడి రూపొందింది. అత్యున్నత పదవుల్లో ఉన్నవారు పరస్పర గౌరవ మర్యాదల్ని ఇచ్చి పుచ్చుకుంటారని రాజ్యాంగకర్తలు భావించారు. రాజకీయ ద్వేషాలు ఈ స్థాయికి చేరతాయని వారు ఊహించి ఉండకపోవచ్చు. అందుకే అధికారిక క్రమాన్ని వివరించారు, ఎవరికి ఎలాంటి మర్యాదలు జరగాలన్నది మాత్రమే చెప్పారు. తాము చూపిన మార్గదర్శకాలను ఉల్లంఘిస్తారన్న ఆలోచన అప్పట్లో రాకపోయి ఉండొచ్చు. అందుకే.. ఈ తరహా ఉల్లంఘనలకు శిక్షలు వేయాలన్న ఆలోచనే చేయలేదు. కానీ, ఇప్పుడు ఆ సమయం వచ్చేసింది. ఒక ముఖ్యమంత్రి అనుకుంటే రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర సీఎస్ సైతం వెళ్లని పరిస్థితి. మరో సీఎం అనుకుంటే దేశ ప్రధాని పాక్ సరిహద్దులకు దగ్గరలో 20 నిమిషాల పాటు రోడ్డు వంతెన మీద ఆయన వాహన శ్రేణి అలా చిక్కుకుపోయే దుస్థితి. అంతేనా, రాష్ట్రపతిని ప్రధాని తన చర్యలతో చిన్నబుచ్చటమూ, మర్యాదలకు.. సంప్రదాయాలకు నీళ్లు వదిలేయడమూ ఈ మధ్యన ఎక్కువైంది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఉన్న వారి గౌరవం.. ప్రాధాన్యత క్రమంలో కింద ఉండే వారి మానసిక పరిపక్వత మీద ఆధారపడి ఉండటం మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న అతిపెద్ద లోపం. అలాంటి వాటిని కట్టడి చేయటం సరిదిద్దటం అవసరం. ఇప్పుడే ఇలా ఉంటే.. రానున్న రోజుల్లో పరిస్థితులు మరెంత మారతాయో ఊహించుకుంటేనే భయం కలుగుతుంది. మేధావులతో సహా అత్యధికుల్లో ఇటీవల ఒక అనారోగ్య తీరు కనిపిస్తోంది. సాపేక్షంగా చూసే ధోరణి కంటే ఒకవైపు నిలిచే ధోరణి ఎక్కువైంది. మమతను ప్రశ్నించేవారు మోదీ తీరును వేలెత్తి చూపరు. మోదీని తప్పు పట్టేవారికి మమత తప్పులు కనిపించవు. మోదీ కావొచ్చు మమత కావొచ్చు.. ఎవరైనా కొంత కాలానికే పరిమితం. కానీ, మర్యాదలు.. సంప్రదాయాలు శాశ్వతం. అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిలో రాజ్యాంగ నిబద్ధత మరింత ఎక్కువగా ఉండాలి. పదవిలో ఉన్న వ్యక్తి ప్రత్యర్థి అయినా, రాజకీయ శత్రువు అయినా.. ఆ పదవికి ఇచ్చే గౌరవం దేశానికి ఇచ్చే గౌరవంగా భావించాలి. నిజానికి, అలాంటి ఆలోచనలు ఉంటే చట్టాల అవసరమే లేదు. కానీ, అటువంటి ఘనమైన గతకాలం గతించింది. సంప్రదాయాల్ని సవాలు చేసే, ప్రోటోకాల్‌ను పక్కన పెట్టేసే తెగింపు పెరుగుతున్న వేళ.. అలాంటి ఆలోచనలు చేసేవారికి చెక్ పెట్టే చట్టాల్ని రూపొందించాల్సిన సమయం ఆసన్నమైంది. నైతికత.. సంప్రదాయం పుస్తకాల్లో రాతలుగా మిగిలిపోతున్న ఈ కాలంలో.... తాము గీత దాటితే చట్టం చర్యలకు దిగే అవకాశం ఉందన్న భయం ఉండాలి. లేదంటే, రాబోయే రోజుల్లో మోదీలు..

## మరింత దిగజారిన బంగారం ధరలు

అంతర్జాతీయంగా అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు, రూపాయి విలువతో పాటు బంగారం, వెండి ధరలు కూడా మరింత కిందకు దిగివస్తున్నాయి. శనివారం కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే బంగారం, వెండి తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. శనివారం ఉదయం 10:10 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,59,660కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.1030 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,350 దగ్గర ఉంది . నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.950 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా శనివారం తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు రూ.4,900 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.75 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.8 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

### అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి

తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

## ఒక్క అభ్యర్థి కోసం ఎగ్జామ్ సెంటర్

### తీరా పరీక్షకు డుమ్మా కొట్టిన విద్యార్థి

సాధారణంగా ఒక్కో పరీక్షా కేంద్రంలో వందలాది మంది ఎగ్జామ్స్ రాస్తుంటారు. కానీ నాగర్‌కర్నూలు జిల్లాలో మాత్రం విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఒక్క విద్యార్థి కోసం ప్రత్యేకంగా ఎగ్జామ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణకు ఒక ఇన్విజిలేటర్, సూపరింటెండెంట్‌ను నియమించారు. ఎగ్జామ్ సెంటర్‌కు పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. ఇదంతా చేసి తీరా ఎగ్జామ్ పెడితే.. ఆ ఒక్క విద్యార్థి ఎగ్జామ్‌కు డుమ్మా కొట్టి అధికారులకు షాకిచ్చాడు. వివరాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూలు జిల్లాలో బ్రిడ్జి కోర్సుకు సంబంధించి పరీక్షల కోసం ఇటీవల దరఖాస్తులను స్వీకరించారు. కానీ దీనికి పెద్దగా స్పందన రాలేదు. ఇంటర్ పూర్తి చేసుకున్న వరుణ్ సందేశ్ అనే విద్యార్థి ఒక్కడే పరీక్షకు దరఖాస్తు చేసుకున్నాడు. జనరల్ బ్రిడ్జి కోర్సు మ్యాథమేటిక్స్ పరీక్ష రాసేందుకు ఫీజు చెల్లించాడు. ఒక్కడే విద్యార్థి దరఖాస్తు చేసుకున్నాడని అధికారులు పట్టించుకోకుండా ఉండలేదు. విద్యార్థికి ఆసక్తి ఉందని భావించి, ఆ ఒక్కడి కోసమే జిల్లాలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణకు ఒక ఇన్విజిలేటర్, సూపరింటెండెంట్‌ను కేటాయించారు. అలాగే పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇంతా చేసినా ఆ ఒక్క విద్యార్థి మాత్రం ఎగ్జామ్‌కు హాజరుకాలేదు. దీంతో పరీక్షా కేంద్రం ఖాళీగా కనిపించింది. ఒక్క విద్యార్థి కోసం చేసిన ఏర్పాట్లు అన్నీ వృథా కావడంతో అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు.

## తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి

### ఇంట్లో శవం...పరీక్ష హాలులో విద్యార్థి

### మెదక్ జిల్లాలో కంటతడిపెట్టించిన ఘటన

మెదక్ జిల్లాలో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామశివారులో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు మృతిచెందారు. నాగరాజుకు శనివారం అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయితే ఈ దు:ఖాన్ని దిగమింగుకొని ఆయన కొడుకు ధనుశ్ పదోతరగతి పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాదకర సంఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. తండ్రి మరణించిన పుట్టెడు దు:ఖంలో కూడా, తన భవిష్యత్తు కోసం కన్నీళ్లతో పరీక్షా కేంద్రానికి వచ్చిన ఆ విద్యార్థి.. తన సహచర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు తెలిపారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు (45) అర్ధరాత్రి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఉసిరికపల్లి గ్రామ శివారులో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో నాగరాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇంటి వద్ద తండ్రి అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతుండగా, తండ్రి కలలను నిజం చేయాలనే పట్టుదలతో ధనుశ్ పరీక్ష రాయాలని నిర్ణయించుకున్నారు. తండ్రిని కోల్పోయిన బాధను గుండెల్లో దాచుకుని, కళ్లలో నీళ్లు సుడులు తిరుగుతుండగా ధనుశ్ పదోతరగతి పరీక్షకు ఈరోజు హాజరయ్యారు. తండ్రి మరణించినా ధైర్యం కోల్పోకుండా పరీక్షకు హాజరైన ధనుశ్‌ను చూసి గ్రామస్థులు చలించిపోయారు. 'ఎంత కష్టమొచ్చినా చదువును వదల్లేదు' అంటూ ధనుశ్‌ను ఓదార్చారు. అధికారులు, ఉపాధ్యాయులు కూడా ధనుశ్‌కు ధైర్యం చెప్పారు. ఒక సామాన్య కుటుంబానికి చెందిన నాగరాజు.. తన కొడుకును గొప్పగా చదివించాలని కలలు కనేవారని స్థానికులు తెలిపారు. ఆ కల కోసం ధనుశ్ కన్నీటితో పరీక్ష రాయడం..ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది.

## గుండెపోటుతో ప్రభుత్వ టీచర్ మృతి

### దుఃఖం దిగమింగుకుని కొడుకు పరీక్షకు హాజరు

తండ్రి మరణించిన బాధలోనూ ఓ విద్యార్థి పదో తరగతి పరీక్షలకు హాజరయ్యాడు. చదువుకు ఉన్న విలువ గురించి తన తండ్రి చెప్పిన మాటలను గుర్తు చేసుకుంటూ.. శోకసంద్రంలోనూ పరీక్ష రాసేందుకు వచ్చాడు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలో జరిగిన ఈ ఘటన అందర్నీ కలిచివేసింది. మోత్కూరు పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కూరెళ్ల హర్షవర్దన్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. అతని తండ్రి కూరెళ్ల ఎల్లయ్య గుండాల మండలం వస్తాకొండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి అతను గుండెపోటుతో మరణించాడు. మరోవైపు హర్షవర్ధన్‌కు శనివారంపదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. దీంతో తండ్రి చనిపోయాడన్న బాధలో ఉండి కూడా శోక సంద్రంలో పదో తరగతి పరీక్షలకు హాజరయ్యాడు. పరీక్ష అయిపోయిన తర్వాత మధ్యాహ్నం తండ్రి అంత్యక్రియల్లో పాల్గొని తలకొరివి పెడతాడని కుటుంబసభ్యులు తెలిపారు. శోకసంద్రంలో ఉన్నప్పటికీ పదో తరగతి పరీక్షకు హాజరైన హర్షవర్ధన్‌ను చూసి స్నేహితులు, ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒకవైపు తండ్రి మరణించిన బాధ, మరోవైపు భవిష్యత్తు కోసం పరీక్ష రాయాల్సిన పరిస్థితి అందర్నీ కలిచివేసింది.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నాగబాబు ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై జనసేన ఎమ్మెల్సీ నాగబాబు ప్రశంసలు కురిపించారు. టీడీపీ నుంచి బాధ్యతగల నాయకుడు ఎదుగుతున్నారని, ఇందుకు లోకేశ్ తీరే నిదర్శనమని ఆయన అన్నారు. మైలవరంలోని పాఠశాలలో జరిగిన పొరపాటుకు మంత్రిగా లోకేశ్ క్షమాపణ చెప్పడం ఆయన బాధ్యతకు, నాయకత్వ లక్షణానికి నిదర్శనమని నాగబాబు పేర్కొన్నారు. మైలవరంలోని తారకరామ నగర్ మండల పరిషత్ మోడల్ స్కూల్‌లో దొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపం తలెత్తిందని నాగబాబు వెల్లడించారు. ఇది

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com